పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ను కలిసిన వీడియో గ్రాఫర్లు



**కొవ్వూరు, పెన్ పవర్, జులై 8:**2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో పనిచేసిన వీడియో గ్రాఫర్లకు రావలసిన సొమ్ముల బకాయిలను తక్షణమే ఇప్పించాలని కొవ్వూరులో సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ని సోమవారం కలిసి కోరడమైనదని వీడియో గ్రాఫర్ల యూనియన్ తాళ్ళపూడి మండల ప్రెసిడెంట్ పసలపూడి ఆశీర్వాదం, గౌరవ అధ్యక్షులు జె.శ్రీనివాస్ తెలిపారు. సత్యానందం, శ్రీనివాస్, విజయ్, తదితర వీడియో గ్రాఫర్లు సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వం మారింది..

# నిర్వాసితుల తలరాతలు మారేనా...?

- గిరిజన నిర్వాసితులకు కాలనీలు ఇచ్చేది ఎప్పుడు....
- అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులు..



**దేవీపట్నం,పెన్ పవర్,జులై8:** మండలంలో పోలవరం నిర్వాసితులకు ఇవ్వవలసిన కాలనీలు ఇవ్వకపోవడంతో గిరిజన నిర్వాసితులు,ఇల్లు అద్దెలకు తీసుకుని నివాసం ఉంటున్నారు.ఇచ్చిన ప్యాకేజీలు కూడా ఇంటి అద్దెలకే సరిపోయాయని గిరిజన నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల వద్దకు ఎన్ని మార్లు వెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని నిర్వాసితులు అధికారులపై మండిపడుతున్నారు. పోలవరం నిర్వాసితులకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో, ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై గిరిజన నిర్వాసితులు తమ సమస్యలు నెరవేరుతాయో లేదో అని నిరుత్సాహం చెందుతున్నారు. గిరిజన నిర్వాసిత ప్రజలు గత ఐదు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసుకు చెంది అధికారుల మీద నమ్మకం పోయింది అంటున్నారు.

-4 లో



# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం...

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్...



**అనపర్తి,పెన్ పవర్,జులై 8.**గడచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వారు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు కారణంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, మౌలిక సదుపాయాల కల్పన శాఖ అనారోగ్యం బారిన పడిందని, ఆ శాఖకు జవసత్వాలు కల్పించి ఆరోగ్య వంతమైన శాఖగా తీర్చిదిద్ది ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మా కూటమి ప్రభుత్వ భుజస్కంధాలపై ఉందన్నారు.

సోమవారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి పిహెచ్సి ని సి హెచ్ సి గా అప్గ్రేట్ చేస్తూ వంద పడకల ఆసుపత్రి భవనాలకు మంత్రి సత్య కుమార్, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ

ఆసుపత్రికి వెళ్ళితే దేవాలయానికి వెళ్లిన అనుభూతిని ప్రజల్లో ఉండే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దుతామని సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనపర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని.. ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం ఇందు కొరకు రు. 13.85 కోట్ల రూపాయలతో వంద పడకల అదనపు భవనాన్ని నిర్మించే దిశగా భూమి పూజ శంకుస్థాపన చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న ప్రాణాలు నిలిపి వారికి పునర్జన్మ నిచ్చేది ఆసుపత్రి మాత్రమేనని, ఆసుపత్రికి వెళ్ళితే దేవాలయానికి వెళ్లిన అనుభూతిని ప్రజల్లో ఉండే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దేశ ప్రధాని మోదీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం గా ఆసుపత్రులకు నామకరణం కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో 7 మంది వైద్యులు మాత్రమే ఉంటే, నేడు ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన తరువాత 22 మంది వైద్యులు వైద్య సిబ్బంది, ఇతర సిబ్బందితో కలిసి మొత్తం 96 మంది విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏరియా ఆసుపత్రి ద్వారా అనేకరకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. 45 వేల జనాభా గల అనపర్తి లో సామాజిక ఆసుపత్రి సరిపోతుందని అయితే ప్రజల ఆరోగ్యం పట్ల

-4 లో

## ఇసుక నిల్వలు చోరీ కాకుండా

# అధికారులు చర్యలు చేపట్టాలి





**అమలాపురం , పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 8:** కపిలేశ్వరపురం ఇసుక నిల్వ కేంద్రం నందు ఇసుక చోరీకి గురికాకుండా భద్రతా చర్యలను మరింత పటిష్ట పరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. సోమ వారం కే గంగవరం మండలం సుందరపల్లి, పూళ్ల, కపిలేశ్వరపురం మండలం కపిలేశ్వ రపురం కోరుమిల్లి గ్రామాలలో గోదావరి ఏటిగట్టు బలహీనంగా ఉండి గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక నిల్వ కేంద్రం నందు ఇసుక చోరీకి గురి కాకుండా గేట్లు, ట్రె%శీ%చ్ ఏర్పాట్లు గేట్లు లైట్లు సీసీ కెమెరాలతో ఏర్పా టుచేసిన నిఘా ఏర్పాట్లను పరిశీ లించారు. రేయిం బవళ్లు నిఘా వ్యవస్థ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఏటిగట్లు ఎంత కాలం నుండి బలహీనంగా ఉన్నాయి వాటి పటిష్టతకు శాశ్వత ప్రాతిపదికన లేదా తాత్కాలిక ప్రాతిపదికన ఇప్పటివరకు చేపట్టిన చర్యలను గూర్చి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్ సుధా సాగర్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరదలపై కలెక్టర్ సమీక్షా సమావేశం

**వేలేరుపాడు,పెన్ పవర్,జులై, 8 :** రాబోయే రోజుల్లో గోదావరి వరదలు దృష్ట్యా జిల్లా, మండల అధికారులకు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు.రెండు

-4 లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కి 180 అర్జీలు.



**అమలాపురం ,పెన్ పవర్ , స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 :** వ్యక్తిగత, సామాజిక ఫిర్యాదులు పదేపదే పునరావృతం కాకుండా ప్రణాళిక బద్దంగా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో

-4 లో



## పిహెచ్ సీ పరిసరాలు శుభ్రం చేసిన

# పంచాయతీ సిబ్బంది.

### పెన్ పవర్ వార్తకు స్పందన.

**రంగంపేట,పెన్ పవర్,జులై 8:** మండల కేంద్రమైన రంగంపేట పి.హెచ్.సి పరిసరాలలో ఉన్న వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారాలను పంచాయతీ సిబ్బంది సోమవారం శుభ్రం చేశారు .పి హెచ్ సి పరిసరాలలో ఇలా ఉంటే స్టాఫ్ డయేరియా ఎలా ?అంటూ పెన్ పవర్ లో వచ్చిన వార్తకు ఇంచార్జి ఎంపీడీవో వెంకటరత్నం స్పందించారు. ఆయన సచివాలయ కార్యదర్శి వెంకన్న బాబు తో కలిసి పి హెచ్ సి పరిసరాలను సందర్శించి పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పీహెచ్సీ పరిసరాలన్నీ శుభ్రం చేయడంతో ఇటు గ్రామస్తులు ఆటు ఆసుపత్రి సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు . యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పంచాయతీలలో కూడా ఉన్న చెత్త చెదారాలన్నీ శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో వెంకటరత్నం ఆదేశించారు . సోమ మంగళవారాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# ఇంజనీరింగ్ పనులు వేగంగా పూర్తి చేయండి





జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**గంగవరం/ పాడేరు,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై 8:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు, రంపచోడవరం,చింతూరు డివిజన్లలోని గిరిజన సంక్షేమ శాఖ,పంచాయతీ రాజ్,పిఐయు,రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,వివిద శాఖలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో పనుల పురోగతి,పెండింగ్ బిల్లులపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యా మౌలిక సదుపాయాలు, సిసిడిపిలో చేపట్టిన పనులు, ఎస్.సి.ఏ,ఆర్టికల్ 275, ప్రాధాన మంత్రి జన్ మన్,ఎన్. ఆర్.హెచ్.ఎం,స్వాతంత్ర సమర యోధుల మ్యూజియం నిర్మాణాల ఎం.బుక్ రికార్డింగ్, బిల్స్ అప్లోడింగ్,పెండింగ్ బిల్లులపై ఆరాతీసారు. ఏకలవ్య మోడల్ స్కూల్సు, గోకులం షెడ్ల నిర్మాణాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. పంచారాజ్ ఇంజనీరింగ్ అధికారులతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న రహదారుల నిర్మాణాలపై సమీక్షించారు. నిర్మాణపు పనులలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఆదేశించారు. బిల్లులు సిద్దం చేయడంలో ఎక్కడా జాప్యం చేయకూడదని చెప్పారు.చింతూరు డివిజన్ పరిధిలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రోడ్లు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.పనులు సొంతం చేసుకుని చేపట్టకపోతే కాంట్రాక్టర్ ను మార్చి వేరొకరికి పనులు అప్పగిస్తామన్నారు.పెండింగ్ బిల్లు చెల్లింపుకు ప్రతిపాదనలు కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లుల వివరాలను ప్రభుత్వం అడిగిందన్నారు. పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు.బిల్లులు చెల్లింపులకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని చెప్పారు. కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాంట్రాక్టర్ల సమస్యలను అడిగి తెలసుకున్నారు.ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారని కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. రహదారులు,ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని పేర్కొన్నారు.రూడకోట బర్త్ వెయిటింగ్ హాలు అసంపూర్తిగా ఉందని నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని పాడేరు ఐటిడిఏ పిఓకు సూచించారు.ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్,రంపచోడవరం పిఓ సూరజ్ గనోరే (పర్యువల్) గాను, గిరిజన సంక్షేమ శాఖ పాడేరు ఇ.ఇ.డి.వి.ఆర్.ఎం. రాజు, అరకు ఇఇ కె. వేణుగోపాల్,చింతూరు ఇ ఇ మురళి, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్,పిఐయు ఇ ఇ శ్రీనివాసరావు, మూడు డివిజన్ల ఇంజనీరింగ్ అధికారులు, పలువురు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కి 180 అర్జీలు.



- 3 పేజి తరువాయి

వివిధ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు పరిష్కారం కోరుతూ మొత్తం 180 అర్జీలు అర్జీదారుల నుండి అందాయి.జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు అర్జీదారుల నుండి వినతులు స్వీక రించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన అర్జీలను క్షుణ్ణంగా విచా రిస్తూ అర్జీదారుల సంతృప్తే ధ్యే యంగా పూర్తిస్థాయిలో నిబంధనల మేరకు పరిష్కార మార్గాలు చూపాల న్నారు. పున:పరిశీలన కొరకు రీఓపెన్ చేయాల్సిన అవసరం రాకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా పూర్తి సమాచారం ఇచ్చి అర్జీలపై సమగ్రమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. పరిపాలనలో పౌరుల ఫిర్యా దుల పరిష్కారానికై కీలక భూమిక పోషించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పౌరుల ఫిర్యాదులను కేంద్రీకృత విధానంలో సేకరించి అత్యంత నాణ్యతతో పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింద న్నారు. అపరి స్కృత సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అన్ని స్థాయి లలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సరళి వేగ వంతం చేయాలన్నారు.అన్ని శాఖల అధికారులు హాజరౌతున్న ఈ కార్యక్ర మంలో అంతర శాఖల అంశాలను పరస్పరం చర్చించి సమన్వయంతో పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులకు జిల్లా కలెక్టర్ సూచిం చారు.ప్రతి అర్జీనీ తప్పనిసరిగా నిర్ధేశించిన గడువు లోపున పరిష్క రించాలని, గడువు దాటిన అర్జీలు లేకుండా జిల్లా అధి కారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నా రు మొక్కుబడి పరిష్కారాలను ఆమోదించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వి శివశంకర్ ప్రసాద్ జిల్లా నీటి యజమాన్య సంస్థ పథక సంచా లకులు ఎస్ మధుసూదన్, సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి అధి కారులు తదితరులు పాల్గొ న్నారు

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం...





- 3 పేజి తరువాయి

చిత్తశుద్ధితో స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తాను శాసనసభ్యులుగా చేసిన గత కాలంలోనే ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనలో కానీ మరీ ఇతర విషయాల్లో కానీ గత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదని మంత్రి అన్నారు.
గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఆసుపత్రిలో అభివృద్ధికి వెచ్చించలేదన్నారు . పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు భరోసా కల్పించే ఆరోగ్య శ్రీ పథకం లో కూడా రు. 2 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, ఇలా బకాయి ఉంటే ఏ కార్పొరేట్ ఆసుపత్రి పేదల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తుందని ఆయన విమర్శించారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తాయని, ఆ దిశగా ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి ఏరియా ఆసుపత్రిని రు. 13.85 కోట్ల రూపాయలు తో వంద పడకల ఆసుపత్రి అదనపు భవనాల అభివృద్ధిని ఆరోగ్యశాఖ మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో మా తండ్రి మూలారెడ్డి హయాంలో పీహెచ్సీగా ఉన్న ఆస్పత్రి ని 30 పడకల చేయడం జరిగిందని తెలిపారు. 2014-19 కాలంలో రు.5 కోట్లు నాబార్డ్ నిధులతో ఆసుపత్రి అదనపు భవనాలు నిర్మించుకున్నామన్నారు. నీలం తుఫాన్ వలన ఆసుపత్రి చుట్టూ నీటితో మునగడం వలన మరో కోటి రూపాయలు తో అభివృద్ధి చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనపర్తి సామర్లకోట కాకినాడ 5.7 కోట్లు, రామవరం రాయవరం రోడ్డు అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరయ్యాయని, త్వరలో ఆర్ అండ్ బి అధికారులు పనులు చేపట్టనున్నారు. నియోజకవర్గంలో కాకినాడ సాగర్ కెనాల్ తూడు తొలగింపు పనులు చేపట్టామన్నారు. గోదావరి కెనాల్ అభివృద్ధికి రు. 20 కోట్లు మంజూరయ్యాయన్నారు. ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉచిత ఇసుక పాలసీని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. %ఙ%పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు.
ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రు. 3 వేల రూపాయల నుండి రు. 4 వేల రూపాయలు వరకు పెంచి బకాయిలతో జూలై మాసంలో పెన్షన్ లబ్ధిదారుకు 7వేల రూపాయలు అందించారని శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.
ఏరియా ఆసుపత్రి 100 పడకల అదనపు భవన నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కూటమి ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

**రామవరం ప్రభుత్వ హోమియో వైద్యశాలను పరిశీలించిన మంత్రి సత్య కుమార్..**

మంత్రి సత్య కుమార్ యాదవ్ సేవలు నిలిచిపోయిన రామవరం ప్రభుత్వ హోమియో వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ కు వివరిస్తూ గత కొంతకాలంగా ప్రభుత్వ హోమియో వైద్యశాల మూత పడిందని తిరిగి దానిని పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ చుట్టుపక్కల గ్రామాలకు ఈ వైద్యశాల ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. హోమియో వైద్యశాలకు నూతన భవనాన్ని ఏర్పాటు చేసే వరకు స్థానికంగా ఉన్న ఆయుష్ ఆసుపత్రిలో హోమియో వైద్య శాల ద్వారా ప్రజలకు వైద్య సేవలను అందించాలని మంత్రికి రామకృష్ణారెడ్డి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీమంత్రి టిడిపి రాష్ట్ర కార్యదర్శి జవహర్, మాజీ ఎంపీపీలు కర్రి శేషారత్నం, సూర్య కుమారి బేరావేణమ్మ, పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, వెంకటరామారెడ్డి, దత్తుడు శ్రీను, కృష్ణారెడ్డి, చింత సురేష్ రెడ్డి, నంబర్ వన్ శ్రీను, వైజాగ్ జీవి, రీజనల్ డైరెక్టర్ పి పద్మ శశిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా. కే వెంకటేశ్వరరావు, డా. నరసింహనాయక్, డిసిహెచ్ఎస్ డా.ఎన్ పద్మశ్రీ రాణి, సూపరింటెంట్ డాక్టర్ రామ గుర్రెడ్డి, స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాసమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్

**కుక్కునూరు,పెన్ పవర్,జూలై 8 :** మండలంలోని ఇసుక స్టాక్ పాయింట్లను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పరిశీలించారు.ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించడానికి వచ్చిన కలెక్టర్ జీ.ఓ మారుతున్న కారణంగా దాన్ని వాయిదా వేశారు.జీఓ వచ్చిన తరువాత ప్రభుత్వ ఆదేశాలకానుగుణంగా ఉంటుందని తెలిపారు. కుక్కునూరు మండలంలోని ఇబ్రహీం పేట ఇసుక స్టాక్ పాయింట్ ను,వింజరంలో ఇసుక స్టాక్ పాయింట్ ను పరిశీలించారు.ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద నిరంతరం సీసీ నిఘా ఉండాలని కుక్కునూరు తహసీల్దార్ ను ఆదేశించారు. ఇబ్రహీం పేట స్టాక్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా సమస్యలను విన్నారు.ఇబ్రహీం పేట,బోనగిరి,గుంపున పెల్లి,గణపవరం ప్రజలు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.బోనగిరి గిరిజనులకు భూమికి భూమి బదులు గణపవరం లోని ముంపునకు గురైన భూములను ఇచ్చారని తెలిపారు.ముంపునకు గురౌతున్నాయి కాబట్టే వాటికి పరిహారం ఇచ్చారు.మరలా అవే భూములు మాకు ఇస్తే వాటిని ఎలా సాగు చేసుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు.బోనగిరిలో వాటర్ ట్యాన్క్ పరిశుభ్రంగా లేదని మాజీ సర్పంచ్ తుర్సం సత్యనారాయణ తెలిపారు. కుక్కునూరు ప్రధాన రోడ్డును వెంటనే వేయాలని ప్రజలు ముక్తకంఠంతో కలెక్టర్ కు తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పటివరకు పీసా గ్రామ సభలు లేవని సున్నం వెంకటేష్,కలెక్టర్ దృష్టికి తేగా,వెంటనే ఎంపిడిఓ ని పిలిచి పీసా గ్రామ సభలు జరిపారా అని అడిగి తెలుసుకున్నారు.వెంటనే పీసా గ్రామ సభలు నిర్వహించాటానికి తగు ఏర్పాట్లు చేసుకొని సంబంధిత అధికారులచే చర్యలు చేపట్టి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.పాఠశాల సమస్యలు దృష్టికి తేగా, వెంటనే ఎంఈఓ గిరి భగవాన్ దాస్ ను పిలిచి సమస్య వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఆర్ అండ్ ఆర్ సమస్యలు తెలిపారు. గణపవరంలో త్రి ఫేజ్ కరెంట్ కావాలని రైతులు కోరారు. అక్కడే ఉన్న విద్యుత్ అధికారులను పిలిచి వెంటనే రైతులకు త్రి ఫేజ్ కరెంట్ సమస్య తీరాలని సూచించారు.ప్రతీ ఒక్కసమస్య సంబంధిత అధికారులు నోట్ చేసుకుని వెంటనే వారి వారి డిపార్ట్మెంట్ తరపున పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.నూతన ఇసుక విధానంపై విలేకరులు ప్రశ్నించగా కొత్త జీవో వస్తుందని వచ్చిన వెంటనే త్వరలోనే ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.వింజరంలో 15 వేల మెట్రిక్ టన్నుల ఇసుక,ఇబ్రహీంపేటలో 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్ తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు,ఆర్డీఓ అద్దయ్య,డీపీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్,ఉప రవాణా కమిషనర్ శాంతకుమారి,గానుల శాఖ ఎడి జి.సునీల్ బాబు, కుక్కునూరు తహశీల్దార్, సిఐ,ఎంపీడీఓ,పంచాయితీ కార్యదర్శులు,వీర్వోలు, వెంట ఉన్నారు.

## కలెక్టరమ్మ పర్యటన



## ప్రభుత్వం మారింది..
## నిర్వాసితుల తలరాతలు మారేనా...?





- 3 పేజి తరువాయి

దేవీపట్నం మండలంలో పెనికిలపాడు, మూలపాడు, దండంగి,గంగంపాలెం, గానుగుల గుండె, నాగలపల్లి, సీతారం, రమణయ్యపేట, ఏనుగుల గూడెం,అగ్రహారం, మంటూరు,మడిపల్లి, ఖర్చులూరు, తాళ్లూరు,కొండమొదలు,ఇలా ఇంకా చాలా గ్రామాల నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు కూడా అందని పరిస్థితి నెలకొంది. వైసీపీ ప్రభుత్వంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల కోసం, ఆర్ అండ్ ఆర్ కాలనీలు కోసం గిరిజన నిర్వాసితులు, తాసిల్దార్ కార్యాలయాలు చుట్టూ, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీస్ చుట్టూ,ధవళేశ్వరం ఎల్ఎంసి ఆఫీసులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి తిరిగి నిర్వాసితులు విసుగపోయారని, రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వం నుంచి గెలిచిన ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా నూతనంగా నియమించబడ్డ కలెక్టర్ వారు అయినా ఇప్పటికైనా నిర్వాసితుల సమస్యలను పట్టించుకుని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వారికి తగిన న్యాయం చేయాలని గిరిజన నిర్వాసితులు కోరుకుంటున్నారు.

## వరదలపై కలెక్టర్ సమీక్షా సమావేశం



- 3 పేజి తరువాయి

మూడు రోజులు నిరంతరాయంగా వర్షాలు పడుతూ ఉంటె అధికారులందరూ వరద ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.వేలేరుపాడు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎటువంటి వరద ప్రమాదం లేనప్పటికీ,వర్షాకాల సీజన్లో గోదావరి నదికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలపై అధికారులను అప్రమత్తం చేసేందుకు ఇప్పటికే రెండు సార్లు అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. గోదావరి నదికి భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన వెంటనే వరద ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రారంభించాలని కానీ, నివారణ చర్యలు తీసుకునేందుకు కేవలం కొంత సమయమే ఉంటుందని, కావున అప్పటివరకు వేచి ఉండకుండా రెండు మూడు రోజులపాటు నిరంతరాయంగా వర్షాలు కురుస్తూ ఉంటె వరద వచ్చే అవకాశం ఉంటుంది. కావున అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలకు సిద్ధం కావాలన్నారు. ముందుగా మొదటి,రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలకు వరద ముంపునకు గురయ్యే గ్రామాలను గుర్తించి,ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. వేలేరుపాడులో బాలింతలు,గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు,మంచానికి పరిమితమై లేవలేని పరిస్థితులలో ఉన్న ముసలివారిని వరద ప్రమాదంపై వారికి అవగాహన కల్పించి ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం చేయాలన్నారు.వరద సహాయక కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి,అక్కడ ప్రజలకు భోజన,వసతి సదుపాయాలను పరిశీలించాలన్నారు. ముంపునకు గురయ్యే గ్రామాలలో ప్రజలకు పంపిణీ చేసేందుకుగాను మూడు నెలలకు సరిపడా బియ్యం, కందిపప్పు,వంటనూనె వంటి నిత్యావసర సరుకులను ఆయా గ్రామాలలోని సురక్షిత ప్రాంతాలలో సిద్ధం చేసుకోవాలన్నారు.లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు,రవాణా వాహనాలు,గజఈతగాళ్ళను సిద్ధం చేసుకోవాలని, అదేవిధంగా ప్రమాద హెచ్చరికలు,తీసుకోవలసిన చర్యలను ప్రజలకు చేరవేసేందుకుకే అవసరమైన సమాచార వ్యవస్థ ఏర్పాటుచేసుకోవాలన్నారు. కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో శిధిలావస్థలో ఉన్న భవనాలు,కట్టడాలను పరిశీలించి,అందులో నివసించే వారిని వరద సమయంలో తప్పనిసరిగా సహాయక కేంద్రాలకు తరలించాలన్నారు.గోదావరి నది తీరప్రాంతంలో బలహీనంగా నది గట్లను పరిశీలించి వాటిని పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గత వరద సమయంలో ఎదుర్కున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వరద సమయంలో ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ,ఆర్డీఓ కె.అద్దయ్య,ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి,డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్,ఆర్టీఓ శ్రీహరి,తహసీల్దార్ చిన్నారావు,ఎంపిపి లక్ష్మీదేవి, ప్రభృతులు పాల్గొన్నారు.

# జగ్గంపేట అన్నక్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 8 :** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో ఈ వారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన కురుకూరి వీర వెంకట సత్యనారాయణ (జడ్జి) వారి కుమారుడు గణేష్ బాబు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ గత సంవత్సరం ఆరు నెలలు కాలంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని దీనికి దాతలు ముందుకొచ్చి
సహాయం అందిస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో సైకో జగన్ రెడ్డి పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్ రద్దు చేశారని మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని తొందరలోనే ప్రతి మండల కేంద్ర లోను అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు ఐదు రూపాయలకే అన్నం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, జోగారావు, మారిశెట్టి రాధా, దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, యల్లమిల్లి సీఎం, కురుమళ్ళ నాగేశ్వరరావు, కంటే ఉదయ భాస్కర చౌదరి, అరటా పోలీసు, ఎండి కాజా, నేదూరి గణేష్, కందుల బాబ్జి, బద్ది సురేష్, ఎస్ వి ప్రసాద్, పుర్రె వీరబాబు, సంగిరెడ్డి రమేష్, సంగిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వో గణపతి రెడ్డికి సంతాపం తెలిపిన తహసిల్దార్...



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై8:** రంపచోడవరం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న మిర్తివాడ గణపతి రెడ్డి ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు.వారి మృతి పట్ల దేవీపట్నం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చలపతిరావు,డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి కొద్దిసేపు మౌనం పాటిస్తూ సంతాపం తెలియజేశారు.తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ దేవీపట్నం మండలంలో సుమారు పది సంవత్సరాలు గణపతి రెడ్డి సేవలు అందించాలని,రెవెన్యూ అసోసియేషన్ నందు అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఉద్యోగుల యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి కృషి చేసేవారని, తోటి ఉద్యోగులతో సోదర భావంతో కలిసిమెలిసి ఉండేవారని గణపతి రెడ్డి మరణం చాలా బాధాకరమైన విషయం అని,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,గ్రామ రెవెన్యూ సహాయకులు,విలేజ్ సర్వేయర్లు,పాల్గొని సంతాపం తెలియజేశారు.

## పేదల గుండె చప్పుడు.మహానేత వైఎస్ఆర్



**మండపేట పెన్ పవర్. జూలై 8:** ఆరోగ్యశ్రీ, రైతు సంక్షేమం తదితర ఎన్నో పేద ప్రజల పథకాలు అమలు చేసిన వైఎస్ఆర్ పేదల గుండెల్లో కొలువై వున్నారని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.మండపేట లో సోమవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి ఉత్సవాలు చైర్ పర్సన్ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం కు టౌన్ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు అధ్యక్షత వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు ఓం జ్యుయలరి అధినేత కొమ్ము రాంబాబు సౌజన్యం తో పళ్ళు, పాలు,రొట్టెలు పంపిణీ చేశారు. రాజారత్న సెంటర్ లోని వైఎస్ ఆర్ విగ్రహం వద్ద బాపిరాజు నేతృత్వం లో భారీ కేక్ కట్ చేశారు.ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ రాణి, వైసిపి నాయకులు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి లు పాల్గొని కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమం అదించిన ఘనత వైయస్ రాజశేఖర రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్రెడ్డి నడిచి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారనీ కొనియాడారు. సంక్షేమ పథకాలు అధ్యులు రాజశేఖర్ రెడ్డి నీ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ అలీఖాన్ బాబా, పెంకే గంగాధర్,
వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు, కౌన్సిలర్ లు, అభిమానులు పాల్గొన్నారు.

## దివంగత జర్నలిస్ట్ సుబ్బరాజు కుటుంబానికి 20వేలు ఆర్థిక సహాయం

- ఫెడరేషన్ సాయానికి ఎంఎల్ఏ జోగేశ్వరరావు చేయూత



**మండపేట. పెన్ పవర్ జూలై 8 :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండపేట ప్రజాశక్తి విలేకరి పి. సుబ్బరాజు కుటుంబానికి 20వేల రూపాయలు మండపేట ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల పెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో పది వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందజేయడంతో ఎంఎల్ఏ జోగేశ్వరరావు కూడా మరో 10 వేల రూపాయలను ఇస్తున్నట్లు ప్రకటించి సుబ్బరాజు కుటుంబానికి అందజేశారు. సోమవారం మండపేట శాసన సభ్యుల క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సుబ్బరాజు యూనియన్ క్రియాశీలక సభ్యులుగా పని చేశారన్నారు. అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబం వీధిన పడిందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నగదు అందజేయడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యానికి గురైతే జర్నలిస్టులకు రూ.5 వేలు, దురదృష్టవశాత్తు మరణిస్తే రూ.10 వేలు వారి కుటుంబాలకు అందజేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ నిరంతరం పని చేయడం అభినందనీయమని, ఫెడరేషన్ కార్యక్రమాలకు నావంతు సాయం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు పుర్రె త్రినాథ్, గునిపే శోభన్ బాబు, కె.సత్య, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు రెడ్డి ఒమేష్, మండపేట నియోజకవర్గ అధ్యక్షులు వేమగిరి నూకరాజు, మండపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బొల్లోజు మల్లేశ్వర్, కార్యదర్శి వరప్రసాద్, ట్రెజరర్ గుడ్ల రవీంద్ర బాబు, సభ్యులు జయన సాయి సత్యనారాయణ, వనపర్తి శ్రీనివాస్, యన్నన సూర్యప్రకాశ్, కారంపూడి సత్యనారాయణ, తారపూడి సుధీర్, కోట సతీష్, బూరా రాజ్ కిరణ్, దార్ల అయ్యప్ప స్వామి, బట్టా అర్జున్, గనిశెట్టి సూరిబాబు, పలివెల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మాష్టారు మీనా కబ్బారావు కుటుంబానికి కుటుంబ సంక్షేమ నిధి చెక్ పంపిణీ



**చింతూరు, పెన్ పవర్, జులై 8:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యూటీఫ్ ) సంఘం లో 1998 వ సంవత్సరంలో ఉద్యోగం లో చేరి చింతూరు మండలం లోని సుకుమామిడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పని చేస్తూ ఏప్రిల్ 13 న మరణించిన మీనా కబ్బారావు కుటుంబానికి యు.టి.ఎఫ్.కుటుంబ సంక్షేమ నిధి నుండి మూడు లక్షల రూపాయలు చెక్ ను కుటుంబ సంక్షేమ నిధి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్, గోవిందరాజులు, యు.టి.ఎఫ్.జిల్లా అధ్యక్షులు వై విల్సన్ బాబు, యు.టి.ఎఫ్.జిల్లా. ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావుల చేతులు మీదుగా మీనా కబ్బారావు సతీమణి, సుజాత కి అందజేయడం జరుగింది. యు.టి.ఎఫ్.కుటుంబ సంక్షేమ నిధి చెక్ అందజేయు కార్యక్రమాన్ని ఉద్దేశించి యు.టి.ఎఫ్.కుటుంబ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు (కాకినాడ) గారు మాట్లాడుతూ యు.టి.ఎఫ్.సంఘంలో చేరి కుటుంబ సంక్షేమ నిధి పథకం లో ఉన్న సభ్యుడు ఎవరైనా అకస్మాత్తుగా మరణిస్తే,ఆ కుటుంబం అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఆ కుటుంబానికి అండగాను, ఆసరాగా ను ఉంటుందని ఈ చెక్ అందజేయడం జరిగిందన్నారు.

## ప్రజల ఆత్మబంధువు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి...

- డాక్టర్ సత్తి...



**అనపర్తి,పెన్ పవర్, జులై 8** ఆత్మబంధువుగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. వైఎస్ 75 వ జయంతి నియోజకవర్గ పరిధిలో వాడవాడలా వైయస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండల కేంద్రాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి కట్ చేశారు. సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి తన పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో ఆత్మ బంధువుగా నిలిచారని తాను చనిపోయి 15 సంవత్సరాల అవుతున్న ఇప్పటికి కూడా మన మధ్య ఆయన సజీవంగానే ఉన్నట్లు ఉంటుందనన్నారు.
ఈ కార్యక్రమాలలో నాలుగు మండలాల జడ్పీటీసీలు, ఎంపిపి లు, మండల పార్టీ కన్వీనర్లు, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పబలు గ్రామ పార్టీ కన్వీనర్లు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు





**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 8 :** దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నేత జ్యోతుల చంటిబాబు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో వైసీపీకి మళ్ళీ పూర్వ వైభవం తీసుకొస్తానన్నారు. వైసిపి పార్టీ జగ్గంపేటలోనే పుట్టిందని మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని చంటిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రాజా, వైసిపి నాయకులు ఉయ్యూరి నాని తదితరులు ఉన్నారు. అదేవిధంగా జగ్గంపేట వైసిపి ఇన్చార్జి తోట నరసింహం కుమారుడు వైసిపి యువ నాయకుడు తోట రాంజీ జగ్గంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తమ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అత్తులూరి సాయిబాబు, రావుల గణేష్ రాజా, కాపారపు రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైయస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం జగ్గంపేటలో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, వీరబాబు, కొట్టు శివరామకృష్ణ, రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు....



**దేవీపట్నం,పెన్ పవర్,జులై8:** మండల కేంద్రంలోని ఇందుకూరుపేట వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్కులో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి,కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కందుల బ్రహ్మాజీ (బాబ్జి) మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గారపాటి మురళీకృష్ణ, పోలిశెట్టి శివరామకృష్ణ,కట్టా సత్తిబాబు,సిరసం పెద్దబ్బాయి దొర, కోమలి ప్రసాద్,కలుం శ్రీను,నందూరి సీతారాం,వంగూరి పోచమ్మ,పద్మ, వైసీపీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉచిత ఇసుకతో పేదవాడి ఇంట పండుగ



- ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం



**రావులపాలెం పెన్ పవర్ జూలై 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ అందే విధంగా ఉచిత ఇసుక విధానాన్ని సోమవారం కొత్తపేట నియోజవర్గం రావులపాలెం మండలం మల్లాయిదొడ్డి గ్రామంలో ఇసుక స్టాక్ పాయింట్ వద్ద కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం బండారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇసుక కొనాలంటే రేటు ఆకాశాన్ని అంటేదని పేదవాడి ఇల్లు కట్టలేక సతికుల పడే పరిస్థితి నెలకొందని, ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి కూటమి మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రతి పేదవాడికి అందాలని ఈ ఉచిత ఇసుక విధానంతో ప్రతి పేదవాడు కళ్ళల్లో ఆనందం చూడాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ గారు జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ బండారు సంజీవ్ ఆర్డీఓ జివివి సత్యనారాయణ మైన్స్ ఎ డి సాయిరామ్ సింగ్
తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 8:** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి భక్తులు తరలివస్తున్నారు.సోమవారం ఆ చందన వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ సన్నిధానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు విరాళం సమర్పించారు. ద్వారకా తిరుమల మండలం ఆర్ .పంగిడిగుడెం నికి చెందిన వడ్లపుడి హరిబాబు వారి కుటుంబ సభ్యులు 55,250 రూ విరాళంగా అందించారు
యానాం నికి చెందిన కుడుపూడి లోకేష్ సమీర్ సాయి బాబు కుటుంబ సభ్యులు 25,050 రూ, పాయలు విరాళంగా అందించారు. వీరిని అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ బి. కిషోర్ కుమార్ స్వామి వారి



చిత్రపటాన్ని అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రజల తీర్పు చారిత్రాత్మకం...

- ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జూలై 8.** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక చారిత్రాత్మకమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.
సోమవారం రాజమండ్రి మంజీర హెూటల్ లో జరిగిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకొని సందర్భంగా బిజెపి పార్టీలోకి రావాల్సి వచ్చిందని నన్ను నమ్మి పార్టీ టికెట్ ఇచ్చి గెలుపుకు సహకరించిన పార్టీ పెద్దలకు కేదర్కు రుణపడి ఉంటాను అన్నారు. దుర్మార్గపు పాలనతో అరాచకంగా ప్రవర్తించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పుణ్యమాంటూ రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కొంటుందని వాటిని అధిగమించి అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమి ప్రభుత్వం శతవిధాల కష్టపడాల్సి ఉందన్నారు. కూటమిపై రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఆశలు పెట్టుకున్నారని ఆశల వల్లే మనం అధికారంలోకి వచ్చామన్నారు. మోదీ గ్యారంటీ, బాబు షూరిటీ, పవన్ సిన్సియారిటీల సమ్మిళితం వల్ల విజయం సునాయాసంగా వరించింది అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు రూపంలో దాదాపు 1600 కోట్ల రూపాయలు అందించాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలను విడుదల చేయడంతో రైతులకు కొంత పోరాట లభించింది అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ కింద సుమారు 2000 కోట్ల రూపాయలు బకాయిలు పడిందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం



ఇబ్బందిగా మారిందన్నారు. మోడీ చంద్రబాబు ల డబుల్ ఇంజన్ సర్కారు కారణంగా ఇబ్బందులను అధిగమించి అభివృద్ధి పథంలోకి నడిపించగలమనే నమ్మకం ప్రజలకు ఉందన్నారు. బిజెపి ఎమ్మెల్యేగా తన నియోజకవర్గంలో బిజెపి మంత్రిచే అధికారిక కార్యక్రమాన్ని చేయించగలడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మన పార్టీలోకి వచ్చిన మూడు పార్టీల కార్యకర్తలను సమన్వయపరిచి బిజెపి పార్టీని ముందుకు నడిపించడంలో రామకృష్ణారెడ్డిని చూసి మనం నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో స్వర్గీయ వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జులై 8 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంక్షేమానికి పాటు పడిన వ్యక్తి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జీలుగుమిల్లి మండలం వైసిపి అధ్యక్షులు చందా ప్రసాద్ అన్నారు. సోమవారం జీలుగుమిల్లి లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జోహార్ వైయస్ఆర్ అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎం వసంతరావు ,ఎంపీపీ కే పోచమ్మ ,వైస్ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు బోధ శ్రీనివాసరెడ్డి, బూరుగు ప్రేమ్ కుమార్, చిట్టి బొమ్మ శ్రీను, తగరం రాంబాబు, గంధం బోసు ,కొప్పుల వెంకటేశ్వరరావు ,ఉప్పల రాంపండు ,ఎంపీటీసీలు, సర్పంచులు తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు.



**ఆలమూరు,పెన్ పవర్,జూలై 08:** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం ఆలమూరు మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు, చిత్రపటాలతోపాటుగా పలువు దేశ నాయకుల విగ్రహాలకు పూలమాలలువేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆ మహనీయుని ఎనలేని ప్రజా సేవను గుర్తు చేసుకుంటూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 8:** మహిళా అదృశ్యమైన సంఘటన ర్యాలి గ్రామం చోటుచేసుకుంది.ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన రేలంగి లక్ష్మీ తిరుపతమ్మ 24 సం లు " వివాహం కాలేదు,సోమవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఇంటి నుండి బయటికి వెళ్లిందని,ఇంట్లో వారికి ఎవరికి సమాచారం చెప్పకపోవడంతో తండ్రి రేలంగి సూరిబాబు, చుట్టుపక్కల వారిని బంధువులు వద్ద ఆచూకీ తెలియకపోవడంతో సోమ వారం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో స్టేషన్ ఎస్ఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ని కలిసిన విక్రమాదిత్య




**కొవ్వూరు, పెన్ పవర్, జులై 8:** సోమవారం టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య కొవ్వూరులో సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ని మర్యాద పూర్వకముగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువురు కొవ్వూరు నియోజకవర్గంలో సమస్యలు, పలు అంశాలపై చర్చించారు. కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని విక్రమాదిత్య సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్ కి తెలియజేశారు. మాజీ ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకులు పెదపాటి కృష్ణ మోహన్ సబ్ కలెక్టర్ ని కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రజల హృదయాల్లో వైఎస్ఆర్ చెరగని ముద్ర: గోపి



**పోడూరు, పెన్ పవర్, జులై-08:** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వైఎస్సార్సీపీ పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ గుడాల గోపాలరావు(గోపి) అన్నారు. వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో భాగంగా సోమవారం పాలకొల్లు పార్టీ కార్యాలయం నుంచి పట్టణ గాంధీబొమ్మల సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పోడూరు మండలంలో కొమ్ముచిక్కాల, పెనుమదం, జిన్నూరు, వద్దిపర్రు, అప్పన్నచెరువు, మట్టపర్రు తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ విగ్రహాల వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్కటింగ్ చేసి నాయకులు, కార్యకర్తలు పంచుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటపాటల పట్ల ఆసక్తి కలిగించాలి

**పెనుమంట్ర,పెన్ పవర్, జులై-08:** విద్యార్థులకు ఆటల పట్ల ఆసక్తి కలిగించాలని తణుకు డి వై ఈ వో మురళి అన్నారు. సోమవారం ఆచంట మండలం కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చేసిన గుడిమెట్ల శ్రీనివాసరెడ్డి కి మారుటేరు శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఫ్రెండ్ సర్కిల్ వారు ఘన సన్మానం చేసినారు. ఈ సభకి ముఖ్య అతిధి గా తణుకు డి వై ఈ ఓ డి మురళి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి 34 సం.లుగా ఒక్క రిమార్క్ లేకుండా వర్క్ చేసారని అన్నారు. క్రీడల అభివృద్ధి కోసం తన సొంత నిధులతో పాఠశాల నందు అనేక సదుపాయములు కలిగించడం సంతోష%శీ%చతగ్గ విషయమని కొనియాడారు. ఈ సభలో పాలకొల్లు ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్ వి రాఘవరెడ్డి, కోడేరు జిల్లా పరిషత్ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్, మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ చిన సూర్యనారాయణ రెడ్డి, పి పి ఆర్ ట్రస్ట్ అ ధ్యక్షులు గొలుగురి శ్రీనివాస రెడ్డి పి డి లు పి ఈ టీ లు పాల్గొన్నారు.

## చింతలూరు నుంచి అన్నవరం పాదయాత్ర.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 08:** కూటమి ఘన విజయం కోసం ఎన్నికల ముందు తెలుగుదేశం నాయకులు వేడుకున్న మొక్కులను ప్రస్తుతం చెల్లించుకుంటున్నారు. చింతలూరుకు చెందిన యువ నాయకుడు చింతలూరు ఫణీంద్ర కుమార్ బండారు సత్యానందరావు విజయం సాధించడంతో పాటు కూటమి అధికారంలోకి వస్తే చింతలూరు నుంచి అన్నవరం వరకు పాదయాత్రగా వెళ్లి స్వామిని దర్శించుకుంటానని మొక్కుకున్నారు. ఆయన కోరిక నెరవేరడంతో సోమవారం చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలుగుదేశం జనసేన కార్యకర్తలు పదిమంది యువకులతో కలిసి పాదయాత్రగా అన్నవరం బయలుదేరి వెళ్లారు. గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు వైట్ల గంగరాజు,మాజీ సర్పంచ్ వాకా సుబ్బలక్ష్మిదేవి,జనసేన బిజెపి నాయకులు ఫణీంద్ర కుమార్ బృందానికి సన్మానం నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గన్ని వెంకట్రావు చనుమోలు గణేష్,వి.వి.యస్ చౌదరి,వీరి అప్పారావు, అత్తిలి చిన్న,వీరి సత్తిబాబు,వాకా సత్తిబాబు,తెదేపా,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 8:** పోచవరం గ్రామంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ తలారి వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా పలువురు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి తన హయాంలో రాష్ట్రంలో సుపరిపాలన అందించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించి తండ్రికి తగ్గ తనయుడుగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, వైఎస్సార్సీపీ తూర్పుగోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, దళిత నాయకులు దాకే ధర్మరాజు, మద్దుకూరి దొరబాబు, కొండేపాటి కాశీ విశ్వనాథం, చెరుకూరి నాగేశ్వరరావు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో అక్రమాలు ఎన్నో?

- అధికారులకు అంతా తెలుసా?



**వై రామవరం,పెన్ పవర్,జూలై 8:** ఏజెన్సీలో జరిగే ఉపాధి హామీ పనులలో పలు అక్రమాలు అధికారుల కను సన్నలలోనే జరుగుచున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

ఏజెన్సీలో ప్రతి మండలంలో జరిగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగే పనులలోను, మస్తర్ల లోను, పే మెంట్ లలోనూ, ఆయా స్థాయిలలో ఉన్న సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జాబ్ కార్డ్ ఉన్న వ్యక్తి పనుల మంజూరు కోసం జియో టాగింగ్ లోనూ, భూమి యజమాని పేరున పట్టాదార్ పాస్ బుక్కు లేకుండానూ, ఒకరు పనికి వస్తే వేరొకరికి మస్టారు వేయడంలోనూ, అనేక అక్రమాలు అధికారుల కను సన్నలలోనూ జరుగుతున్న అడ్డుకట్ట వేసే దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీ పనులపై ప్రతీ సంవత్సరం సోషల్ ఆడిట్, మండల స్థాయిలో బహిరంగ విచారణ జరిపిస్తున్న అక్రమాలు బయటపడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా పై స్థాయి అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులలో జరిగే అక్రమాలనునిరోధించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు కోరుచున్నారు.

# రోడ్డు ప్రమాదాల పై అవగహన

**మారేడుమిల్లి, పెన్ పవర్, జులై, 8:-** మితిమిరిన వేగం, మద్యం మత్తులో ప్రమాదాలు అనేకం చోటు చేసుకుంటున్న తరుణంలో స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్ లకు అవగహన నిర్వహించారు. గుర్తేడు ఎస్. ఐ. సాయి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల ప్రాణాలతో ఆటలాడవొద్దని మితిమిరిన వేగం, అధిక మంది ప్రయాణికులను ఎక్కించి ఇష్టనుశరంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలకు లైఫ్ టాక్స్, ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండాలన్నారు. ఆటోలను రోడ్లు పై విచ్చలవిడిగా నిలుపరాధన్నారు. నిబంధన లను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు.

# పెద్దేవంలో వైఎస్సార్ జయంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 8:** పెద్దేవం గ్రామంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ తలారి వెంకట్రావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా ఆయన రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా పలువురు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి తన హయాంలో రాష్ట్రంలో సుపరిపాలన అందించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించి తండ్రికి తగ్గ తనయుడుగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, గెడ్డం సాయిబాబా, దళిత నాయకులు సిర్రా గోపి, బట్టు సుబ్బారావు, తిగిరిపల్లి సుబ్బారావు, ఒరిగేటి అశోక్, కవల నాగేశ్వరరావు, కొయ్యే దుర్గారావు, కోడి గంగారావు, తిగిరిపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్ని అంటిన కూరగాయ ధరలు

**వై రామవరం,పెన్ పవర్,జూలై 8 :** ఏజెన్సీలోని వారపు సంతలలో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయని వినియోగదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీ ఉల్లిపాయల 50 రూపాయలు, టమోటా, కాకరకాయలు, బెండకాయలు, వంకాయలు, దొండ, క్యాబేజీ, క్యారెట్,బీట్రూట్, బంగాళదుంప, చేమ దుంపలు 60రూపాయలు,క్యాప్సికం,పచ్చిమిర్చి 100 రూపాయలు, ధరలు ఉన్నాయని వినియోగదారులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి కూరగాయలు, నిత్యవసర సరుకుల ధరలు సామాన్య మానవునికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు



తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దళిత హిందువులకు రక్షణ కల్పించాలి

- హిందూ నేషన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తోట రామకృష్ణ





**పెద్దాపురం, పన్ పవర్, జూలై 8 :** దళిత హిందువులకు రక్షణ కల్పించాలని హిందూ నేషన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తోట రామకృష్ణ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలు హిందూ సంఘాల సభ్యులతో కలిసి ఆర్డీవో సీతారామారావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలోని తిరుపతి గ్రామంలోని దళిత హిందూ సామాజిక వర్గానికి చెందిన మత్తా సత్యనారాయణ కుటుంబం తమ పూర్వీకుల కాలం నుంచి హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని నిర్మించి పూజిస్తున్నారన్నారు. గ్రామంలో ప్రభుత్వ నిధులతో గతంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కొందరు వ్యక్తులు ప్రార్థనా మందిరంగా మార్చి మత వ్యాప్తికి పాల్పడుతున్నరని, ఈ చర్యలను అడ్డుకుంటున్న సత్యనారాయణ కుటుంబంపై అక్కసు పెంచుకుని అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. తక్షణమే సత్యనారాయణ కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు అక్రమంగా కొనసాగుతున్న ప్రార్థనా మందిరాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రేపాక ప్రసాద్, శ్రీను యాదవ్, రాజు, సురేష్, కృష్ణ, రామకృష్ణ, శివ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు





**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని పెద్దాపురం ఆర్డీవో జె. సీతారామారావు అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం -పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఆర్డీవో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఓర్పుగా విని అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా వివిధ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

## ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు



**పెనుమంత్ర, పెన్ పవర్,జులై 08:** పెనుమంత్ర గ్రామంలో మహానేత వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పెనుమంత్ర రామాలయం యూత్ కేక్ కట్ చేసి పేదలకు పంచారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ గోదావరి ఐటీ వింగ్ సెక్రటరి పడాల సతీష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు తేతలి సుదీర్ రెడ్డి , తమనంపూడి శ్రీనివాస రెడ్డి యువ నాయకులు తేతలి బాపి రెడ్డి, చిరు వర్మ ,శ్రీఖర్ రెడ్డి, డి సత్యనారాయణ రెడ్డి , నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేసే అభివృద్ధికి సహకరిద్దాం: మాజీమంత్రి చెరుకువాడ

- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీరంగనాథరాజు
- ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు
- ఏ కష్టం వచ్చినా ముందుంటా.. నిత్యం అందుబాటులో ఉంటా



**పోడూరు, పెన్ పవర్, జులై -08:** ఎన్నికలనేవి పార్టీలకు.. నాయకులకు కొత్తకాదని, అధికారం చేతులు మారడం సహజమని, ప్రజల తీర్పును తప్పకుండా స్వాగతించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం చేసే అభివృద్ధికి సహకరించాలని మాజీమంత్రి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సూచించారు. పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం మాజీముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేసి పంచుకుని సభను ఉద్దేశించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్సిక్స్ పథకాలని అమలు చేస్తానని అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజల మేలు కోసం అవి అమలు కావాలని కోరుకోవాలన్నారు. నియోజకవర్గంలో సుమారు 54 పంచాయతీ సర్పంచులు, అధిక సంఖ్యలో ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్ సభ్యులు పార్టీకి చెందినవారే. గ్రామాల్లో సమస్యలుంటే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులను ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో తీర్మానం చేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మన అజెండా అభివృద్ధి అని గత అయిదేళ్లలో అభివృద్ధి, సంక్షేమాలకు పెద్దపీట వేశామన్నారు.

**పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా..**

2018లో నియోజకవర్గ కన్వీనర్ గా ఆదరించిన మీరంతా నా కుటుంబ సభ్యులే 2019లో కష్టపడి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆశీర్వదించిన పార్టీ శ్రేణులు, ప్రజలకు నా ధన్యవాదాలన్నారు. ఇసుక మాఫీయా, ధాన్యంలో దోపిడీ, ఇళ్ల స్థలాల్లో లూటీ చేశానని నాయకులు విమర్శించిన పోస్టులు పెట్టిన ప్రజలు విన్నారు.. నా గుణాన్ని ప్రజలు చూశారన్నారు. నా నిజాయతీ ప్రజలకు తెలుసని నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఏ కార్యకర్త, ఏ నాయకుడికి అన్యాయం జరిగినా ఊరుకోమని హెచ్చరించారు. చట్టాలు, వ్యవస్థలు ఉన్నాయని అధైర్యపడనవసరం లేదన్నారు. అభివృద్ధి కుంటుపడేలా ప్రవర్తించొద్దని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అమ్మఒడి, ఉచిత బస్సు 18 ఏళ్లకే రూ.1500, ఉచిత మూడు సిలిండర్లు వంటి పథకాలు అమలుతో ప్రజలకు మేలు జరగాలని కోరుకుందామన్నారు. వరినాట్లు పూర్తయ్యాక ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, గౌరీ సుభాషిణి, ఎంపీపీ కర్రి వాసురెడ్డి, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్

- వైసీపీ నాయకుడు జీను వెంకటరమణ
- ఘనంగా వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8:** పేద ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ నాయకుడు జీను వెంకటరమణ (జెవిఆర్) పేర్కొన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దబ్బలదిబ్బ వీధిలో గల రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ పేదవాడు గొప్పవాడు కావాలి, రైతు రాజు కావాలి అని కలుగని వాటిని సాకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత ఆయనకు చెందుతుందని అన్నారు. ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటూ రైతులు, రైతు కూలీలు, పేదలు సామాన్యులు నిరంతరం ఆయన్ని జ్ఞాపకం చేసుకుంటున్నారని, రాజకీయాల్లో వైయస్సార్ లాంటి నాయకుడిని చూడలేమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంట విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం



**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ వారి ఉత్తర్వులు మేరకు, కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి కె.హనుమంతరావు పర్యవేక్షణలో కాకినాడ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారి ఆధ్వర్యంలో కాకినాడ పట్టణంలో మెయిన్ రోడ్ జిలాని సెంటర్ నందు ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్, ఎన్.రమేష్ వారి సిబ్బంది , కాకినాడ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ పానెల్ అడ్వకేట్ డాక్టర్ వై. వసంత , కాకినాడ ఆర్టీవో బి.మురళీకృష్ణ వారి సిబ్బంది, కాకినాడ డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ. వి.పద్మావతి, సంయుక్తంగా నిర్వహించిన ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా రోడ్ యాక్సిడెంట్లను నిర్మూలించాలనే ఉద్దేశంతో వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలుగు నష్టాలను,మితిమీరిన వేగంతో నడపడం వల్ల కలిగే నష్టాలను, ద్విచక్ర వాహనాలకు అమర్చబడిన మోడీఫైడ్ సైలెన్సర్ల వల్ల వచ్చు శబ్దకాలుష్యం వల్ల ప్రజలకు కలుగు ఇబ్బందులను గురించి, వాహనాలకు అమర్చిన డెఫెక్టీవ్/సక్రమంగాలేని నెంబర్ ప్లేట్లు వల్ల కలుగు నష్టాలను గురించి, ఆటో డ్రైవర్లకు వారి యొక్క ఆటోలలో పరిమితికి మించి పాసింజర్లను ఎక్కించరాదని,తల్లిదండ్రులు మైనర్లు అయిన వారి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, టూ వీలర్స్ పై ఇద్దరి కన్నా ఎక్కువమంది ప్రయాణించరాదని, సదరు విషయాల గురించి ప్రజలకు తెలియపరచి వారిలో చైతన్యం తీసుకురావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వాహన చోదకులకు అందరికీ గులాబీలు పంచిపెట్టి వినతి పూర్వకంగా తెలియపరచడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించినచో వారిపై కఠిన చర్యలు చట్టప్రకారం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ జులై 8:**దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ వైసిపి అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కాకినాడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బెండా విష్ణు,యార్లగడ్డ రామచంద్రరావు,శ్రీ బాలా త్రిపుర సుందరి ఆలయ చైర్మన్ పెద్ది రత్నాజీ,జడ్పీటీసీ నులుకుర్తి రామకృష్ణ(కిట్టు)తో పాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానం రాష్ట్ర ప్రగతికి బాట- జ్యోతుల నవీన్ కుమార్ వెల్లడి



**కాకినాడ.పెన్ పవర్ జులై 8:**ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయం అని ,ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభిస్తుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి నెల రోజుల లోపే అమలలోకి తేవడం ఆనందదాయకంగా ఉందన్నారు.ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని నవీన్ కితాబిచ్చారు.నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానమని ,పారదర్శకత, ముందుచూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందని జ్యోతుల నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 :** పట్టణ పరిధిలోని ఎరువులు దుకాణాలపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ (గుంటూరు), డిడిఎ త్రినాధస్వామి (కాకినాడ), విజిలెన్స్ శాఖ ఐఓపి డి.వి.వి.సతీష్ కుమార్ (శ్రీకాకుళం) బృందం సోమవారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. తాళ్లూరి సూర్యనారాయణ అండ్ సన్స్ ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఎరువులు, పురుగుల మందుల విక్రయాలు ఎలాంటి తప్పిదాలు లేకుండా చూసేందుకు ముందస్తు తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాల్లో ఎటువంటి తేడాలు ఉన్న సంబంధిత డీలర్లపై చర్యలు తప్పవన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు చేపడతున్నట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో వారి వెంట పెద్దాపురం, పెదపూడి మండలాల వ్యవసాయ అధికారులు కె.సంజయ్ కుమార్, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## కాండ్రకోటలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్దాపురం జడ్పీటీసీ సభ్యుడు గవరసాన సూరిబాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, పేదలను, రైతులను ఆదుకొనేందుకు ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గవరసాన రాజశేఖర్, మాకిరెడ్డి శ్రీనివాస్, జోకా నానాజీ, జాగు వీరభద్రరావు, పల్ల గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి తొలి మెట్టు ఉచిత ఇసుక

- నెరవేరనున్న పేదల సొంతింటి కల
- నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి



**కాకినాడ.పెన్ పవర్ జులై 8:**ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకల లోని తమ స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ...జగన్ ఐదేళ్ల పాలనలో ఇసుక బంగారం అయిందని ..తాము అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోగా ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు , సీఎం అయిన 20 రోజుల్లో ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చారన్నారు. దీంతో లక్షలాది కార్మికులకు ఉపాధి, భవన నిర్మాణ రంగానికి మేలు జరుగుతుందని, నిర్మాణ రంగం ఊపందుకుంటుందని అన్నారు.ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించి పేదల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం ...బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పారదర్శకత, ముందుచూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందన్నారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని,వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురు అవతారం ఎత్తి ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50 వేల కోట్లకు పైగా దోచుకున్నారన్నారు.గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారని,జగన్ బినామీ సంస్థ జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించి ప్రజాధనాన్ని ధారధత్తం చేశారన్నారు.గత ప్రభుత్వంలో పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ. 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో అవినీతి చేశారో అర్థం చేసుకోవచ్చనని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ చేసే విధంగా రూపొందించారని,జిల్లాల స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్యవేక్షిస్తారని సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ఉచిత ఇసుక అందిస్తామని తెలిపారు.భవన నిర్మాణ రంగంకు సంబంధించి భవన నిర్మాణ కార్మికులు,నిర్మాణ సామాగ్రి రవాణా కార్మికులు(తోపుడు బండి నుండి లారీల వరకు),సిమెంటు, స్టీలు వ్యాపారస్తులు,కలప వ్యాపారస్తులు మరియు వడ్రంగి కార్మికులు,ఎలక్ట్రికల్ సామాగ్రి వ్యాపారస్తులు, ఎలక్ట్రీషియన్స్, పెయింట్స్ వ్యాపారస్తులు, పెయింటర్లు, టైల్స్ వ్యాపారస్తులు, టైల్స్లేయింగ్ కార్మికులు,ప్లంబింగ్ కార్మికులు తదితర అనుయాయ రంగాలు కూడా ఆర్థికంగా పుంజుకుంటాయన్నారు.

## ఘనంగా ద్వారంపూడి జన్మదిన వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ జులై 8:**కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు కాకినాడ వైసిపి జిల్లా ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ వైసీపీ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్, వైసిపి నాయకులు సాగర్ కేక్ కట్ చేసి పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లోవైసిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెండా విష్ణు,మాజీ కార్పొరేటర్లు కోరుమిల్లి బాల ప్రసాద్, మీసాల దుర్గా ప్రసాద్, నందం కిషోర్, పార్టీ నాయకులు పసుపులేటి వెంకట లక్ష్మీ, శేఖర్, రావూరి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి రాంబాబు, చవ్వాకుల రాంబాబు, డికె రెడ్డి, ఓల్టాస్ రాంబాబు, బాదం మధు, పెద్ది రత్నాజీ , జీరి కరుణాకర్ రెడ్డి, కోనాడి దుర్గాప్రసాద్, సుధాకర్, కర్రీ అనంతలక్ష్మి, పలక సూర్యకుమారి, కృష్ణ ప్రియ, రామదేవు బాలా త్రిపుర సుందరి,దాకే ధనలక్ష్మి, జితేంద్ర సింగ్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

- కార్పొరేషన్ కమిషనర్ జే.వెంకటరావు




**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు పేర్కొన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోన్ ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. పారిశుధ్యం,టౌన్ ప్లానింగ్, యూపీఏ సహా వివిధ విభాగాలకు సంబంధించి 23 మంది సమస్యలను కమిషనర్ కు ఫోన్ లో వివరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ఉదయం 10:30 నుంచి ఒంటి గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రజా సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని, ఆర్థికపరమైన అంశాలు మినహా మిగిలిన సమస్యలన్నిటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల్లో 95% పరిష్కరించామన్నారు. మిగిలిన సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు. 15 మంది నేరుగా కమిషనర్ ను కలిసి సమస్యలు విన్నవించారు. కాగా ప్రతి శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ఆయా విభాగాధిపతులతో సమీక్షించినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఎస్ఈ పి. సత్య కుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్,స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు,డీసీపీ హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఏవో శిరీష్, వివిధ విభాగాధిపతులు డిఈ లు, ఏఈ లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఒప్పందం అమలు చేయాలి.

ఆందోళనకు సిద్ధమవుతున్న జిజిహెచ్ శానిటేషన్ కార్మికులు



**కాకినాడ.పెన్ పవర్ జూలై 8:**

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శానిటేషన్ వర్కర్స్ కి కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం పేర్కొన్న అంశాలు అమలు చేయాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు.సోమవారం ఉదయం సిహెచ్. విజయ్ కుమార్ అధ్యక్షతన శానిటేషన్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో చేపట్టిన సమ్మె సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికులకు నెలకు 1100/- రూ. అదనంగా చెల్లించాల్సి ఉందన్నారు. అయితే మార్చి, ఏప్రిల్, మే నెలల జీతాలు చెల్లించినప్పటికీ 1100/-రూ. పెంపుదల సొమ్ము కార్మికులకు అందలేదన్నారు. అలాగే సబ్బులు, నూనె చెప్పులు, టవల్స్ వంటి సౌకర్యాలు అందిస్తామని ఉగాది నుండి వాయిదాలు వేస్తూ వస్తున్నారని తెలిపారు. రాబోయే శనివారం లోపు కాంట్రాక్టర్ ఒప్పందం అమలు చేయాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ తో పాటు యూనియన్ నాయకులు జె. శేషు, ఆర్. రమేష్, ఎం. ఏసు, డి. దుర్గా ప్రసాద్, ఎం. రవి, ఎస్. వాసు, బి. మంగతాయారు, సిహెచ్. పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



- ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్.

**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమమునకు 64 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు.

ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను,సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.జె. వి.భాస్కరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి డా.డి. తిప్పే నాయక్



**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో ఏ.శ్రీరామ చంద్రమూర్తి, డీపీవో కె.భారతి సౌజన్య, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఏం.లావణ్య తదితరులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు..రెవిన్యూ, భూ తగాదాలు, పింఛన్ల వంటి అంశాలపై సుమారుగా 405 అర్జీలు అందజేశారు. ఈ అర్జీలను పరిష్కరించాల్సిందిగా వివిధ శాఖ అధికారులను డీఆర్వో తిప్పే నాయక్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారాని అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజా వినతులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేసి, తీసుకున్న చర్యలను అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నాటికల పోటీలకు మంత్రి కందుల దుర్గేష్ కు ఆహ్వానం

ఆహ్వానించిన అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్



**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :** స్థానిక అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్తు ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు కాకినాడ సూర్య కళామందిర్ లో జరిగే రాష్ట్రస్థాయి నాటికల పోటీలను తమరు ప్రారంభించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందులు దుర్గేష్ కు సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పంపన దయానందబాబు ఆహ్వాన పత్రికను అందజేశారు. సోమవారం రాజమహేంద్రవరం జే.ఎన్.రోడ్ లోని మంత్రి నివాసంలో బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బృందంతో మంత్రిని కలిసిన జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఆయన తండ్రి పడాల రామారావు జీవితం-సాహిత్యం గ్రంథాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు స్మారక కళావేదిక ఉపాధ్యక్షుడు ఎస్.వి.ఆర్.బాపిరాజు, ఆహ్వాన కమిటీ కో-కన్వీనర్ టీ.వీ.ఎస్.ఎన్.రెడ్డి, నిర్వాహకుడు పంపన మురళి పాల్గొన్నారు.

# ఏలేరు సాగు నీటి వ్యవస్థ క్రింద వంతుల వారీ విధానంలో నీటి విడుదల




జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**ఏలేరు సాగు నీటి వ్యవస్థ క్రింద ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలను నీటి ఎద్దడి లేకుండా సజావుగా పూర్తి చేసుకునేందుకు జూలై 9వ తేదీ నుంచి నవంబర్ 5 వరకు రానున్న 120 రోజుల పాటు పిఠాపురం, పెద్దాపురం, కిర్లంపూడి మండలాలకు వంతులు వారీ విధానంలో సాగునీరు విడుదల చేస్తున్నామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి 10 రోజులు ఒక వంతు చొప్పున, తొలి 4 రోజుల పాటు పిఠాపురం మండలానికి, తదుపరి 3 రోజుల పాటు పెద్దాపురం మండలానికి, ఆపై 3 రోజుల పాటు కిర్లంపూడి మండలానికి రోజుకు 750 క్యూసెక్కుల చొప్పున ఏలేరు జలాశయం (700), తిమ్మరాజు చెరువు (50) లో నుండి విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈమేరకు వంతుల వారీ సాగు నీటి సరఫరా షెడ్యూల్ ను ఆయన సోమవారం ప్రకటించారు.ఈ షెడ్యూల్ ప్రకారం పిఠాపురం మండలానికి నీటి విడుదల తేదీలు (జూలై 9-12), (జూలై 19-22), (జూలై 29-ఆగష్టు1),(ఆగష్టు 8-11), (ఆగష్టు 18-21), (ఆగష్టు 28-31), (సెప్టెంబర్ 7-10), (సెప్టెంబర్ 17-20), (సెప్టెంబర్ 27-30), (అక్టోబరు 7-10), (అక్టోబరు 17-20), (అక్టోబరు 27-30) నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు.పెద్దాపురం మండలానికి (జూలై 13-15), (జూలై 23-25), (ఆగష్టు 2-4), (ఆగష్టు 12-14), (ఆగష్టు 22-24), (సెప్టెంబర్ 1-3), (సెప్టెంబర్ 11-13), (సెప్టెంబర్ 21-23), (అక్టోబరు 1-3), (అక్టోబరు 11-13), (అక్టోబరు 21-23), (అక్టోబరు 31-నవంబరు2) తేదీల్లో నీటి విడుదల జరుగుతుందని తెలిపారు.కిర్లంపూడి మండలానికి ((జూలై 16-18), (జూలై 26-28),(ఆగష్టు 5-7), (ఆగష్టు 15-17), (ఆగష్టు 25-27), (సెప్టెంబర్ 4-6), (సెప్టెంబర్ 14-16), (సెప్టెంబర్ 24-26), (అక్టోబరు 4-6), (అక్టోబరు 14-16), (అక్టోబరు 24-26), ((అక్టోబరు 3-5) తేదీల్లో నీరు సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉన్న దృష్ట్యా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు వంతుల వారీ విధానం అమలు చేస్తున్నామని, కావున ఏలేరు సాగు నీటి వ్యవస్థ క్రింద పంటలను సాగు చేసిన ఆయా మండలాల రైతులు అందరూ ఈ విధానానికి సహకరించి తమ ఖరీఫ్ పంటలను సజావుగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈలోపు వరద జలాలు చేరి ఏలేరు ప్రోజెక్ట్ తగిన స్థాయిలో నిండితే వంతుల వారీ విధానం రద్దు చేసి తిరిగి రెగ్యులర్ పద్ధతిలో నీరు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వంతుల వారీ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతుల పంటలకు ఎక్కడ సాగు నీటి సమస్య రాకుండా చూడాలని కలెక్టర్ ఏలేరు డివిజన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# ప్రతి అర్జీ ని సత్వరం పరిష్కరించాలి

## కలెక్టర్ షాన్ మోహన్ సగిలి



**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.సోమవారం పిఠాపురం రథాల పేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన పిఠాపురం నియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. అధికారులతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని మండలం, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 556 అర్జీలు అందగా, వీటిలో ప్రధానంగా రెవిన్యూ, పింఛన్ల మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూ రికార్డుల ఆన్ లైన్, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు శ్మశాన వాటికకు స్థలం మంజూరు తదితర అంశాలకు చెందినవిగా ఉన్నాయి. తొలుత జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఆర్డీవో ఇట్ల కిషోర్ భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పిఠాపురం నియోజకవర్గంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి రెండు వారాల కొకసారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన అధికారులనుఆదేశించారు. పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షిస్తామన్నారు.అలాగే అర్జీదారులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వీకరించిన అర్జీలన్నిటినీ త్వరలో పరిష్కారిస్తామని తెలిపారు.ఆర్థిక పరమైన అంశాలు ముడిపడిన అర్జీలపై నిధుల మంజూరు కోరి పరిష్కారిస్తామని,ఇందుకు అర్జీదారులు కొంత సమయం ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం నుండి తగు ఆదేశాలు జారీ అయిన వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేస్తామన్నారు.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గ సామాజిక అవసరాలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు పి.నారాయణ మూర్తి, ప్రసాద్ రాజు, పిఠాపురం, గొల్లప్రోలు కమిషనర్లు ఎన్.కనకరావు, టి.రవికుమార్బీ పిఠాపురం, గొల్లప్రోలు తహసీల్దార్లు కె.లక్ష్మి, ఎం.ఉదయభాస్కర రావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి రక్షణగా సీసీ కెమెరాలు ఏర్పాటు.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 08:**ఇటీవల రామచంద్రపురం పరిధిలోని వెల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడులపై ఎస్సై ఎల్ శ్రీను నాయక్ స్పందిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడారు. గతంలో ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహలకు రక్షణగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం జొన్నాడ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను సందర్శించారు. ముందుగా గ్రామ టిడిపి నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శీను) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తక్షణమే స్పందించి గ్రామ ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పై ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను ఆకతాయిల నుండి రక్షించేందుకు ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతైన అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం చాలా బాధాకరమన్నారు.పలువురు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# చించినాడ కాలువ ప్రక్షాళన

- సాగునీరు అందించేందుకు తూడు, గుర్రపుడెక్క తొలగింపు



**పోడూరు, పెన్ పవర్, జులై- 08:** పోడూరు, యలమంచిలి మండలాలకు సాగు, తాగునీరు అందించే చించినాడ కాలువ ప్రక్షాళనకు సోమవారం శ్రీకారం చుట్టారు. గుమ్మలూరు దుర్గమ్మచెరువు వద్ద పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్కను యంత్రం సాయంతో తొలగించారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పెన్మెత్స రామభద్రరాజు, పెనుమదం, గుమ్మలూరు" సర్పంచులు తానేటి బాబూరావు, జి.సోనియారాణి, రమేష్ ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, పెనుమదం తెదేపా గ్రామ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, దేవరపు దొరబాబు, తంగెళ్ల సత్యనారాయణ, బోసుపాముల నాగరాజు, గెద్దాడ రాంబాబు, నూటికుర్తి శ్యాంబాబు, జె.నాగరాజు, చదలవాడ బాబూరావు, ఎం.రమణ, రుద్రరాజు సుబ్రహ్మణ్యంరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు దొంగ సూర్యప్రసాద్, వర్ధనపు రాజమణి, వేంద్ర వెంకటేశ్వరరావు, కుక్కల దుర్గారావు తదితరులు కొబ్బరికాయ కొట్టగా గుత్తేదారు పనులను ప్రారంభించారు.

# గ్రామ గ్రామాన వైఎస్సార్ జయంతి వేడుకలు



**కరప, పెన్ పవర్, జూలై 08:**పేద, బడుగు, బలహీనవర్గాల, రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలుచేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి పేదల పెన్నిధి అని మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిలు పేర్కొన్నారు. వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీనాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, అభిమానులతో కల్సి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, మండలయూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు మేడిశెట్టి సత్తిబాబు, సర్పంచ్లు సాదే ఆశాజ్యోతి, పలివెల నాగేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనుబాబు, వెలుగుబంటి సీతారామరాఘవ, పలివెల రామారావు, వైఎస్సార్సీపీ నాయకులు సాదే లోహిదాస్కుమార్, నక్కా సత్తిబాబు, అడబాల ప్రసాద్, మద్దూరి భాస్కర్, నాగల బాలాజీ, గోన శ్రీను, చిన్నారి మురళి, బేరీ కృష్ణమూర్తి,
పుణ్యమంతుల బాల, దివ్యాంగుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామగ్రామాన మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలను వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరిపారు. వేములవాడలో పార్టీనాయకులు కమిడి కంకర్, బండే తాతాజీ, వజ్రపు కామేష్, దూడల శ్రీను, ఉద్దండ సూర్యనారాయణ, తదితరులు, వాకాడలో మోకన రాంబాయి, ఎంపీటీసీ చక్కపల్లి పకీర్రావు, పెంకే విశ్వేశ్వరరావు, యండమూరులో గ్రామకమిటీ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ మాజీసర్పంచ్లు మారెళ్ల వెంకటరమణ, సురికుర్తి వీరన్న, షేక్ దరియా, నడకుదురులో గోవిందు, యడ్ల కృష్ణార్జున, దాలిపర్తి శ్రీనివాసరావు, వేళంగిలో సానా శ్రీను. కె. గుణ, జవ్వాది రాంబాబు, పెదకొత్తూరులో చింతా బుజ్జి ఆయాగ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీనాయకులు, కార్యకర్తలు
పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు.

# హెల్త్ మినిస్టర్ కు ఘన స్వాగతం



**రంగంపేట, పెన్ పవర్, జులై 08:** రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ నుండి అనపర్తి వెళుతున్న హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ కు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.సోమవారం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి అనపర్తి లో 100 పడకల హాస్పిటల్ శంకుస్థాపనకు వెళుతున్న హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ కు మండలంలోని ఎస్టి రాజాపురం సెంటర్లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి నీలపాల త్రిమూర్తులు,మండల టిడిపి అధ్యక్షుడు ఎలుగుబంటి సత్తిబాబు పూలమాలలు వేసి,సాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**రంగంపేట, పెన్ పవర్, జులై 08:**మండల కేంద్రంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సోమవారం రంగంపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యుడు పేపకాయల రాంబాబు,పాలాటి నాగేశ్వరరావు తదితరులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడిశలేరు గ్రామంలో కోనేరు నందు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇశ్రాయేలు,వైసిపి నాయకులు పోతుల బుల్లి రాజు,నల్లమాటి భీముడు తదితరులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మర్రిపూడి గ్రామంలో వైసిపి నాయకులు వేముల చిరంజీవి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని ప్రతి గ్రామంలోని చిత్రపటానికి, విగ్రహాలకి పూలమాలలు వేసి వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి-విక్రమాదిత్య



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 8:**అన్నదేవరపేట గ్రామంలో కాలవగట్టుపై ఎన్ఆర్ఈజిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య పాల్గొని కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విక్రమాదిత్య మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన సమాజంలో నివసించే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అందువల్ల మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సీహెచ్ రమాదేవి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 8:**దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు శీర్ల బ్రహ్మానందం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు శులా పోసియ్య, నున్న కృష్ణ వైఎస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచి ఆరోగ్యానికి దంత సంరక్షణ అవసరం -డా.అడ్డాల



**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**దంతాల సంరక్షణతో శారీరక, మానసిక ,సామాజిక ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు .దంతాలు దృఢంగా, పటిష్టంగా ఉంటేనే అన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోగలమని అన్నారు. పోషకాలు సక్రమంగా అంది రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దంతక్షయం వల్ల నమిలే ప్రక్రియ కుంటుపడుతుందని అన్నారు. దంతక్షయం వల్ల నోటి దుర్వాసన వస్తుందని తద్వారా సరిగ్గా నవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఒక్కొక్కసారి ఆత్మవిశ్వాసం కూడా లోపిస్తుందని అన్నారు. దంతాల మధ్య ఖాళీలు ఏర్పడితే వెంటనే దంత వైద్యులను సంప్రదించాలని సూచించారు. రోజు ఉదయం, రాత్రి పడుకోబోయే ముందు దంతాలను శుభ్రం చేయాలని ,ఆహారం తీసుకున్న తర్వాత మంచి నీటితో నోటిని పుక్కిలించాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,కుమార యాదవ్, రాఘవరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు అండగా ఉందాం - డా. చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ జులై 8 :**కాకినాడ జిల్లా అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు పెంకే గోవిందరాజు అధ్యక్షతన తూరంగి గ్రామం జనావళి వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలకు వృద్ధులకు అండగా ఉండాలని ముఖ్యంగా వృద్ధాశ్రమాల్లో ఉంటూ జీవితపు చివరి రోజుల్లో ఎవరి అండ లేకుండా కష్టాలు పడుతూ నా అనేవారు ఎవరు లేక జీవితం వెల్లబుచ్చుతున్న వృద్ధులకు అండగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో గల వృద్ధురాలు కాలుజారి కింద పడిపోగా ఆవిడతలకు దెబ్బ తగలడంతో ప్రథమ చికిత్స చేసి కుట్లు వేయడం జరిగింది అలాగే ఆశ్రమంలో వృద్ధులకు మధుమేహం రక్తపోటు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను నెలకి సరిపడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై మద్దా వికాష్, ఆర్ సి అలై దుర్గా సుభద్ర, అలై వనుం ఉపేంద్రనాథ్, మేము సైతం మీకోసం క్లబ్ అధ్యక్షులు గణేష్, డి సి ఎస్ అలై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సొమ్ములు వెంటనే చెల్లించాలి: కౌలురైతు సంఘం

**-కవిటం కూడలిలో రైతులు రాస్తారోకో**

**పోడూరు, పెన్ పవర్, జులై- 08:** రబీ ధాన్యం సొమ్ములు అందక రైతులు ఖరీఫ్ కు పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతులకు రావాల్సిన ధాన్యం సొమ్ములను చెల్లించాలని ఏపీ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు మండలం కవిటం కూడలి వద్ద రైతులతో కలిసి సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నా ధాన్యం డబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కొత్త ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిదేనని, రైతుల కష్టార్జితం వారికి ఇవ్వకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. కౌలురైతు



సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు మాట్లాడుతూ రబీ పెట్టబడికి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితిలో రైతులు ఉన్నారన్నారు. జిల్లాలో 30 వేల మంది రైతులకు రూ.420 కోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేశారు.- కార్యక్రమంలో నాయకులు, రైతులు కేతా గోపాలన్, బి.శ్రీనివాస్, పి.కామేశ్వరరావు, కె.శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జరంలో ఘనంగా వైఎస్సార్ జయంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 8:**గజ్జరంలో వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ నాయకులు ప్రతి ఒక్కరూ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి వారి అభిమాన నాయకుడు చేసిన పలు సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ జయంతి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబుతో పాటు ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గన్నిన రత్నాజీరావు, కాకర్ల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చిక్కాల మహేష్, వార్డ్ మెంబర్ మర్రి నరేంద్ర, మర్లపూడి అచ్చిబాబు, ఇనపాల దేవదాసు, పోలుమటి దుర్గాప్రసాద్, పాలపర్తి రమణ, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 9న కౌలు రైతుల సదస్సు ను జయప్రదం చేయండి



**మామిడి కుదురు /అమలాపురం , పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 8:** అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలో జూలై 09వ తేదీ జరుగు కౌలు రైతుల సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సు కి రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు హాజరవుతున్నారని ఈ సదస్సులో కౌలు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని

జిల్లా కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు ఈసందర్భంగా మామిడికుదురు మండల పరిధిలోని లూటుకుర్రు బాడిలంక మాకన్నపాలెం చెరితోట తదితర గ్రామాలలో కౌలు రైతులను కలుసుకుని వారి సమస్యలు తెలుసు కోవడం జరుగిందని అప్పారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానంగా ఈ సదస్సులో కౌలు రైతులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు ఇవ్వాలని జిల్లాలో కూరుకుపోయిన డ్రైనేజీలు వ్యవస్థను మెరుగుపరచాలని గత సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి నేటికీ డబ్బులు చెల్లించాలని కౌలు రైతులందరికీ సబ్సిడీపై ఎరువులు పురుగుమందులు సరఫరా చేయాలని ఇన్పుట్ సబ్సిడీ ఔట్పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ధాన్యానికి మద్దతు ధర 50% అదనంగా ఇవ్వాలని తదితరు డిమాండ్ల పరిష్కారం కోసం ఈ సదస్సు జరుగుతుందని సదస్సు జయప్రదం చేయాలని రైతులకు తెలియజేశారు

లూటుకూర గ్రామంలో అడబాల నరసిహమూర్తి అడబాల ఆంజనేయులు తదితరరైతులు మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రావడంలేదని అప్పులు ఊపులోకొట్టుకు పోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని దీంతో రైతు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బ్యాంకు రుణాలు ఇవ్వాలని సబ్సిడీ పైన ఎరువులు పురుగుమందులు ఇవ్వాలని సబ్సిడీపై వ్యవసాయంత్రాలు బ్యాంకు రుణాల ద్వారా అందించాలని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఉపాధి హామీ పథకంలో సంవత్సరంలో రెండు సార్లు పంట కాలువలను పూడికలు తీయించాలని వారు కోరారు

ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కారెం వెంకటేశ్వరరావు తాడి శ్రీరామమూర్తి పొలమూరి శ్రీను అడబాల సురేష్ కుడిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## శుభ్రతతోనే వ్యాధులు దూరం: రాజేంద్రప్రసాద్



**పోడూరు, పెన్ పవర్, జులై-08:** పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతోనే ప్రాణాంతక వ్యాధులను సైతం దూరం చేయవచ్చని వద్దిపర్రు సర్పంచి వడ్డపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పోడూరు మండలంలోని వద్దిపర్రులో వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, వైద్య సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులను సోమవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో దోమల నివారణకు కూలీలతో మలాథీన్ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా ఉంచాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త, చెదారాలను వేయడం, పిచ్చిమొక్కలను తొలగించకపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. తద్వార విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. మురుగునీటిని ఎప్పటికప్పుడు మళ్లించుకొని భూమిలోకి ఇంకేలా ఇంకుడుగుంతలు, డ్రైయిన్లలోకి చేరేలా చూడాలన్నారు.. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.సుజాత, ఎంఎలెచ్పీ అనిత, ఏఎన్ఎం నిర్మల, హెచ్ఐ వెంకట్రావు, ఆశా విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## భూస్వాముల అధీనంలోనే భూదాన భూములు.







**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 8:** భూదాన బోర్డు బడుగు బలహీన వర్గాల పేదలకు ఇచ్చిన భూములు ఇంకా భూస్వాముల అధీనంలోనే ఉన్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు అన్నారు. ఈ మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం మెయిన్ గేటు వద్ద సోమవారం ధర్నా చేశారు. తొలుత బాలాజీ చౌక్ సెంటర్లో ధర్నా చేపట్టిన లివరేషన్స్ ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏగుపాటి అర్జున్ రావు మాట్లాడుతూ ఏలేశ్వరం మండలంలో ఉన్న కొంతమంది భూస్వాములు బినామీ పేర్లతో భూములను భూస్వాముల వద్దనే ఉన్నాయన్నారు. వీటిని తక్షణం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రవరం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా దళితులు సర్వే నెంబరు 108, 109 సాగు చేసుకుంటూ ఉన్నారు. ఈ భూమి దళితులకు ఒక్కొక్కరు 30 సెంట్లు సాగు చేసుకుంటూ ఉన్నారు. ప్రభుత్వం వారి సాగు హక్కును గుర్తించి ఆ భూమిని సాగులో ఉన్న దళితులకు పట్టాలు ఇవ్వాల్సిందిగా వారు కోరారు. ఈ మండలంలో ఉన్న డి పట్టా భూములను కొంతమంది భూస్వాములు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వాధికారులు దీనికి అడ్డుకట్ట వెయాలని అన్నారు. తరతరాలుగా భూములను కూడా భూస్వాములు ల్యాండ్ సీలింగ్ చట్టం కింద దాచుకోవడానికి చేసినటువంటి ప్రయత్నంలో భాగంగానే వినోబాబావే కి దానం ఇచ్చారని అందుచేత అవి న్యాయంగా పేదలకు దక్కాల్సిన భూములని ఆయన అన్నారు. అనంతరం ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకొని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చారు. ఈ భూములను సర్వే జరిపి సాగు నమోదు చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్రె నూకరాజు, చెక్క రాజులమ్మ,, గుళ్ళ సత్యవతి ,ఇసనాపల్లి వీరబాబు, శ్రీమంతుల జ్యోతి, రండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన సబ్ కలెక్టర్...

**యస్.ప్రశాంత్ కుమార్.**

**దేవీపట్నం,రంపచోడవరం,పెన్ పవర్,జులై8:** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరము సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్. ఐటీడిఎ పరిపాలన అధికారి డియన్వి రమణ ఇరువురు కలిసి నిర్వహించారు, ఈసందర్భంగా రంపచోడవరం యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 47దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు, వై. రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని బొడ్డగండి గ్రామంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని, మెట్టగూడెం నుండి పులికొండ వరకు మూడు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని, మంగంపాడు గ్రామంలోని చెక్ డాం కు మరమ్మతులు చేయించాలని,బోడ్డగండి పంచాయితీలోని 19 గ్రామాలకు సంబంధించిన కొండ రెడ్డి కులస్తులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని మంగంపాడు గ్రామానికి చెందిన సారం కోట అబ్బాయి రెడ్డి, నైని లచ్చిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం పొట్లవాడ గ్రామం నుండి కెచ్చేలవాడ గ్రామాల మధ్యలో కాల్వకు వంతెన ఏర్పాటు చేయాలని,మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని, కెచ్చెలవాడ గ్రామంలో పక్కా స్కూల్ భవనం ఏర్పాటు చేయాలని, అంగన్వాడి కేంద్రానికి పక్కా భవనం ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన పల్లాల కృష్ణారెడ్డి, పల్లాల అనిత,సాదల బుల్లెమ్మ దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం పాతకోట పంచాయతీలోని గోరుకుల గొంది నుండి పాతకోట వరకు సుమారు 7 కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన గొల్లూరి ప్రభాకర్, కొర్ర దోమ్ము దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు,ఏ.డి.యం హెచ్ఓ జి.శిరీష,ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, వెలుగు ఏపిడి ఎ. శ్రీనివాస రావు, డి ఎల్ పి ఓ రాఘవన్, డాక్టర్ ఇందిరా,డియల్.డి.ఓ కె.కోటేశ్వరరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,ఎండి యూసఫ్, సుబ్బయ్య, రవికుమార్, తాసిల్దార్,పిఏఓ యల్.రాంబాబు,యం పి డి ఓ హరికృష్ణ,ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు.,సిడిపిఓ సంధ్యారాణి, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జున, గౌతమ్, చైతన్య, సాయి సతీష్, రాజేంద్ర బాబు ,డిప్యూటీ తాసిల్దార్ లు సత్యనారాయణ,స్వామి, విశ్వనాథ్, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు,



## తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కర్రి వెంకటరెడ్డి.



**అనపర్తి, పెన్ పవర్,జూలై 8.** ఇటీవల జరిగిన తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన పాలకవర్గం నియమకం జరిగింది. అధ్యక్షుడిగా కర్రివెంకరెడ్డి, కార్యదర్శిగా మల్లిడి రామమూర్తిరెడ్డి, ట్రెజరర్ బలుసు శ్రీనివాసరావు, సంయుక్తకార్యదర్శిగా సూరపురెడ్డి వీర్రాజు, నియమితులయ్యారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఏర్పాటయిన సందర్భంగా బుధవారం అనపర్తి ఎస్ఎన్ఆర్ కల్యాణమండపంలో ఉదయం 11 సమావేశంలో బాధ్యతల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని సత్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్లు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## వైయస్సార్ కు ఘన నివాళి





**గంగవరం, పెన్ పవర్, జూలై 8:**మహానేత దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ సిహెచ్ రఘునాథ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైయస్సార్ కు ఘన నివాళులర్పించారు. మండల కేంద్రమైన గంగవరంలో అంబేద్కర్ సెంటర్ వద్ద వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులను పరామర్శించి రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం ,వైస్ ఎంపీపీలు కే రామ తులసి ,కే గంగాదేవి, డి సి సి బి మాజీ డైరెక్టర్. యెజ్జు వెంకటేశ్వరరావు, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ పి. సిద్ధార్థ సర్పంచులు కే లక్ష్మి కె.కామరాజు, మాజీ సర్పంచ్ కె చిన్నారావు దొర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏడుకొండలు, నెల్లిపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు %ం% . ఏసు, జగ్గంపాలెం సచివాలయ కన్వీనర్ శ్రీను, నాయకులు దాసరి వెంకటేశ్వరరావు, సింగారమ్మ, జగదీష్, బలిజి జంబు, అడ్డపల్లి బావి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు కార్మికులకు కట్టకు ప్రభుత్వం చెల్లించే రూ 3-70 పై తక్షణం చెల్లించాలి, గిరిజన సంఘం.



**చింతూరు, పెన్ పవర్ జులై 7:**2024 మే మొదటి వారంలోరాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు కాంట్రాక్టర్స్ ఏజెన్సీ ప్రాంతంలో సేకరించే తునికాకును గిరిజన, గిరిజ నేత్ర ప్రజానీకం అడవులకు వెళ్లి తునికాకు కు ప్రభుత్వం చెల్లించే మూడు రూపాయల డబ్బై పైసలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు చింతూరు డిఎఫ్ఓ కార్యాలయం వద్ద డివిజన్ అధికారిని డబ్బులు కార్మికులకు చెల్లించాలని వినతిపత్రం అందించడం జరిగినది, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ తునికాకు కార్మికులకు ప్రభుత్వం చెల్లించవలసినటువంటి తునికి ఆకు కట్టకు రూ 3-70పై, తునికాకు సేకరణకు సహాయకులుగా ఉన్న ఖల్లేదారులకు అందించడంలో ప్రభుత్వం శ్రద్ధ పెట్టలేదని కల్లాలలో కార్మికులకు లక్షల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని అరకొరగా మాత్రమే డబ్బులు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని అన్నారు, మే నెల మొదటి వారంలో తునికాకు సేకరణ జరిగితే రెండు నెలలు పూర్తయినా కూడా కార్మికులకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు, కార్మికులు సేకరించినటువంటి తునికాకుండా వచ్చే లాభాలను ప్రభుత్వం లాభాలు గడిస్తున్న కార్మికులకు ఇచ్చేటటువంటి డబ్బులు పై శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2012 నుండి పెండింగ్ బోనస్ ను తక్షణమే విడుదల చేయాలని కార్మికుల కష్టార్జితం శ్రామికుల హక్కు బోనస్ అని ప్రభుత్వాలు మారుతున్న తునికకు కార్మికులకు మాత్రం న్యాయం జరగడం లేదని నూతన ప్రభుత్వం ఆయన తునికా కు కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సుబ్బారావు, పాండు నారాయణ, షోడే, రాఘవయ్య కారం మనోజ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు బాబిని పరామర్శించిన వైసిపి శ్రేణులు



**గంగవరం, పెన్ పవర్, జూలై 8:**వైసిపి అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి దిండి నాగ మహేష్( బాబీ) ను ఆయన కుటుంబ సభ్యులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. ఈనెల మూడో తేదీన నాగమహేష్ తండ్రి రిటైర్డ్ ఎంఈఓ డివివి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో చెందిన వైసిపి మండల ఇన్చార్జి సిహెచ్ రఘునాథ్, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీటీసీలు గంగాదేవి, రామ తులసి , డిసిసిబి మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, సర్పంచ్ కే లక్ష్మి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుకొండలు వెంకటేశ్వరరావు యేసు బలిజి జంబు సతీష్ తదితరులు పరామర్శించారు.

# ప్రతి ఒక్కరికీ ఆధార్- పదేళ్ళు దాటితే తప్పనిసరి ధృవీకరణ

**ఆధార్ లేక ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదు**

**నేటి నుండి డోర్ టు డోర్ సర్వే**

**జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్**

**గంగవరం /పాడేరు, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై 08:** జిల్లాలో ప్రతి ఒక్కరికీ ఆధార్ చేయించాలని,ఇదివరకే ఆధార్ నమోదై పది సంవత్సరాలు దాటినవారికి మరోసారి అధార్ అప్డేట్ చేయించి బయో మెట్రిక్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఎంపిడిఒలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్ నుండి ఐటిడిఎ పిఒలు,అన్ని మండలాల ఎంపిడిఓలు,తహసిల్దార్లతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ లేక ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని స్పష్టం చేసారు.సచివాలయాల ఫరిధిలో, ఎఎన్ఎం లు మినహా సచివాలయ సిబ్బందిని వినియోగించి మరోసారి ఇంటి ఇంటి సర్వే నిర్వహించాలని, తద్వారా ఆధార్ అవసరమైన వారిని,నవీకరణ అవసరమైన వారిని,బాల ఆధార్ కలవారిని గుర్తించి, అవసరమైన కిట్స్ గూర్చి నివేదిక అందజేయాలని,అదేవిధంగా మండలంలో ఎప్పుడు ఎక్కడ ఆధార్ క్యాంప్ నిర్వహించేది షెడ్యూల్ తయారుచేసి ప్రజలలో విస్తృత ప్రచారం గావించాలని సూచించారు.లేట్ బర్త్ రిజిస్ట్రేషన్ వల్ల 2023 మే ఒకటి నాటికి 33,245 మందికి ఆధార్ చేయాల్సి ఉండగా నేటి వరకు 29,870 మంది నుండి విన్నపాలు వచ్చాయని, ఐతే వాటిలో 28,090 మందికి ఆధార్ ఆమోదించగా మిగిలినవి వివిధ సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురైనందున సుమారు 5,164 మందికి ఆధార్ పెండింగ్ ఉన్నట్లు తేలిందని వివరించిన కలెక్టర్ ఇంటి ఇంటి సర్వే ద్వారా గుర్తించి అందరికీ ఆధార్ అందించాలన్న సంకల్పంతో పని చేయాలని సూచించారు.కొంత మంది వద్ద పూర్తి డాక్యుమెంట్లు లేక, విధ్యుత్, సిగ్నల్ సమస్యలు, అనేక సార్లు దరఖాస్తు చేయటం, డూప్లికెట్లు కావటం, ఆధార్ కార్డులు అందకపోవటం లాంటి సమస్యలతో ఆధార్ లేకుండా ఉన్నారని,వాటిని గుర్తించి సరిచేయాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా బాల అధార్ పొందినవారు ఐదు సంవత్సరాలు,15 సంవత్సరాల వయసులో ఒకసారి తిరిగి ఆధార్ బయో మెట్రిక్ చేయించాలని,లేకుంటే విద్యా పరంగా వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికలలో అయిన ఖర్చుకు సంబంధించిన బిల్లులను వెంటనే సమర్పించాలని,ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, నియోజక వర్గ ప్రధాన కేంద్రం తహసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా గత 2022, 2023 లలో జరిగిన వరదలకు సంబంధించి ముంపు మండలాల తహసిల్దార్లు డిసి బిల్లులు డ్రా చేసినవారు వెంటనే ఏసీ బిల్లులు పెట్టాలని, యుటిలైజేషన్ పత్రాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, డిఆర్ఓ బి. పద్మావతి,డిపిఓ కొండల రావు, డివిజనల్ పంచాయతి అధికారి వి.ఎస్. కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, వార్డు సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ కే.సునీల్, పిఎంయు ప్రోగ్రాం అధికారి రామ్ గోపాల్, ఐటిడిఎల నుండి ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, సూరజ్ గనోరే,మండలాల నుండి ఎంపిడిఓలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి...

ఆదేశాలు జారీ చేసిన ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే.



**దేవీపట్నం,రంపచోడవరం,పెన్ పవర్,జులై8:**ఏజెన్సీలోని వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారి చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, రోడ్లు భవనాల శాఖ కు సంబంధించిన ఇంజనీర్లతో ఏజెన్సీ ఏడు మండలాల్లో పనులు ప్రారంభించిన భవనాలు రోడ్లు పురోగతిపై ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనులు గోకులం కు సంబంధించిన షెడ్ పనులు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన పనులు,వంతెనలకు సంబంధించిన పనులు ఏ స్టేజి లో ఉన్నవి ఒక్కొక్క పనులపై ప్రాజెక్ట్ అధికారి సంక్షించారు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు ఏ దశలో ఉన్నవి ఆయన ఆరా తీశారు, రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టిన పనులు ఏదశలో ఉన్నవి ఎప్పటికీ పూర్తవుతున్నది తదితరు వివరాలు ప్రాజెక్ట్ అధికారి సమీక్షించారు. కొత్తగా కట్టిన భవనాలకు రంగులకు ఎంత ఖర్చవుతుంది అదేవిధంగా కూలీలకు ఎంత ఖర్చవుతుంది, సిమెంట్ ఎంత ఖర్చవుతుంది, ఇసుక ఎంత ఖర్చవుతుంది తదితర వివరాలు శాఖవారీగా ఆయన సమీక్షించారు.గిరిజన సంక్షేమ శాఖ ద్వారా, పంచాయతీరాజ్ శాఖ ద్వారా, రోడ్డు భవనాల శాఖ ద్వారా కొత్తగా ఏఏ పనులకు ప్రతిపాదనలు తయారు చేసింది శాఖలవారీగా ఆయన రాతిసారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఇంజనీర్లు గౌతమి, చైతన్య,సాయి సతీష్,ఏఈలు సత్యనారాయణ,భాను, ఉమామహేశ్వరరావు,పి. వెంకటేశ్వరరావు,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక నిల్వను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్



**కొవ్వూరు, పెన్ పవర్, జులై 8:** ఇసుక కావలసిన వినియోగదారులు సచివాలయ సెక్రటరీలతో సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ అన్నారు. సోమవారం కుమారదేవం గ్రామంలో ఇసుక ర్యాంపును సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక నిల్వ కేంద్రం వద్ద ఇసుక చోరీకి గురి కాకుండా భద్రతా చర్యలను మరింత పటిష్ట పరచాలని తెలిపారు. ఇసుక నిల్వ కేంద్రం నందు ఇసుక చోరీకి గురికాకుండా గేట్లు, ట్రై%శీ%చ్, లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నిఘా ఏర్పాట్లను పరిశీలించారు. 24 గంటలు నిఘా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కే.మస్తాన్ వీఆర్వో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగు మందుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 8:**ఎరువులు, పురుగు మందుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ అధికారి, శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రి కల్చర్ త్రినాథస్వామి అన్నారు. మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆయన సోమవారం తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ లక్ష్మీ పార్వతి ఎరువులు పురుగుమందులు,లింగంపర్తి లో శ్రీ వెంకట నారాయణ %ు% కో, ఏలేశ్వరం దుకాణాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువులు పురుగు మందుల అమ్మకాలపై వ్యవసాయ అధికారులు ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ అధికారులంతా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై ప్రత్యేక నిఘాను ఉంచాలన్నారు. ఎరువులు, పురుగు మందులు విక్రయాలకు సంబంధించి బిల్లులు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ను క్షుణ్ణంగా తనిఖీ చేసి డీలర్లకు తగు సూచనలు చేశారు. డీలర్స్ అందరూ సీడ్స్ ఫర్టిలైజర్స్, పురుగుమందుల చట్టాలకు లోబడి నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారి డి.వి.వి.సతీష్ కుమార్, పెదపూడి మండల వ్యవసాయ అధికారి టి.వి.ఆర్.మనిదీప్, మండల వ్యవసాయ అధికారిణి బి.జ్యోతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కి12 ఫిర్యాదులు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ .





**ఎస్పీ కార్యాలయం, పెన్ పవర్ ,స్టాప్ రిపోర్టర్ ,జులై 8** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కి వచ్చిన ఫిర్యాదులను సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఎస్పి ఆదేశాలు జారీ చేశారు.

"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" పిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పి

నేటి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 12 ఫిర్యాదులు రాగా (మహిళలు -09 మరియు పురుషులు-03) వాటిలో సివిల్ వివాదాలు-04, ఇతర సమస్యలు సంబందించి-05, కుటుంబ కలహాలు-03, ఫిర్యాదులు అందినాయి. అందులో అమలాపురం సబ్ డివిజన్-03 ఫిర్యాదులు, కొత్తపేట సబ్ డివిజన్-07, రామచంద్రాపురం సబ్ డివిజన్-02 గా ఉన్నాయి.

# రైతు పక్షపాతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 8:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ అన్నారు. సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి పురస్కరించుకొని జగ్గంపేట కాకినాడ రోడ్ లో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ శివ గణేష్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మహానేతగా ఎదిగారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలందించారని, ఆరోగ్య దాత, విద్యాదాత, శ్రామికుల నేస్తంగా వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు, డాక్టర్ నక్కా సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామకృష్ణంరాజు ఇకలేరు




**పోడూరు, పెన్ పవర్, జులై-08:** జిన్నూరు గ్రామానికి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ పెనుమత్స రామకృష్ణంరాజు ఇక లేరు అన్న వార్తతో జిన్నూరులో విషాద ఛాయలు అల్లుకున్నాయి. ఎల్ఐసి రాము(75) గా పిలవబడుతున్న ఆయన సోమవారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. జిన్నూరులోని హిందూ స్మశాన వాటికలో ఆయన భౌతిక కాయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అంతక్రియలు నిర్వహించారు. పాలకొల్లు ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలో ఎల్ఐసి ఏజెంట్ గా దాదాపు 40 ఏళ్లుగా విధులు చేపట్టారు. రామకృష్ణంరాజు కు ఉత్తమ ఏజెంట్ గా అనేకసార్లు అవార్డులు అందుకున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఎన్నోసార్లు ప్రశంసలు పొందారు. ఆయన గతంలో జిన్నూరు సొసైటీ చైర్మన్ గా, పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉపాధ్యక్షునిగా, పాలకొల్లు టౌన్ హాల్ ఉపాధ్యక్షుడిగా పదవులు చేపట్టి అందరి మన్ననలు పొందారు. ప్రస్తుతం ఆయన జిన్నూరు గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా, అల్లూరి సీతారామరాజు సేవాసమితి గౌరవ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. రామకృష్ణంరాజుకు భార్య విజయలక్ష్మి, ఒక కుమార్తె ఉన్నారు. పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, పోడూరు జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ డి టి డి సి బాబు, కలిదిండి గణపతిరాజు, భూపతిరాజు సూర్ప రాజు, పాలకొల్లు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎస్ రఘుకుమార్, ఆఫీస్ సిబ్బంది చింతపల్లి మురళీకృష్ణ , ఏ ఆర్ కే ప్రసాద్, ఆర్ లెనిన్ బాబు, కె విజయకుమార్, డివోలు గ్రంధి శ్రీనివాసరావు, ఎం రమేష్, ఆర్ శ్రీనివాస్, పలువురు రాజకీయ నాయకులు, ఎల్ఐసి ఏజెంట్లు రామకృష్ణంరాజు భౌతిక కాయాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కైలాస భూమి అభివృద్ధికి సహకరిస్తా:ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట,పెన్ పవర్ జూలై 8:**కొత్తపేటలో నంబూరీ రెడ్డయ్య సహాయ సహకారాలతో నిర్మాణమవుతున్న కైలాస భూమి పనులను కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు.కైలాస భూమిని ప్రారంభించడానికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కైలాస భూమి దగ్గర ఉన్న రోడ్డు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు ఈ రెండు పనులు ముందుగా చేయవలసి ఉన్నదని నంబూరి రెడ్డయ్య కోరారు.ఎమ్మెల్యే సత్యానందరావు స్పందించి పంచాయతీ అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు చేపట్టవలసిందిగా ఆదేశించారు.దగ్గరుండి రోడ్డు కొలతలు కొలిపించి ఎస్టిమేట్ రెడీ చేయమన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ అందించవలసినదిగా ఎలక్ట్రికల్ ఏ.ఈ నీ ఆదేశించారు.ఇప్పటికే కైలాస భూమి నిర్మాణం చాలా ఆలస్యం అయిందని త్వరితన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాల్సిందిగా అందుకుగాను తన సహాయ సహకారాలు అందిస్తానని సత్యానంద రావు తెలిపారు. త్వరలోనే కైలాస భూమి పనులు వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టారు.ఈ కైలాస భూమి నిర్మాణానికి సారధ్యం వహిస్తున్న కమిటీ సభ్యులను దాతలను సత్యానందరావు అభినందించారు.

గతంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ కైలాస భూమి నిర్మాణానికి నిధులు అందించడం జరిగిందని తర్వాత వచ్చిన పాలకులు విస్మరించడంతో పనులు అక్కడే నిలిచిపోయాయని అక్కడ ఉన్నటువంటి స్థానిక నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కంఠం శెట్టి శ్రీనివాస్ ధర్నాల రామకృష్ణ బూసి జయలక్ష్మి భాస్కరరావు, సలాది రామక్రిష్ణ గుబ్బల మూర్తి ,ముద్రగడ సుబ్బారావు వాసంశెట్టి సత్యనారాయణ ,మిద్దె ఆదినారాయణ, సలాది చిన్ని బండారు వీర బాబు, చొడపనీడి భాష్కరావు, చొడపనీడి గోవింద్ బొరుసు సత్తి బాబు ,అద్దంకి చంటిబాబు, అన్యం మునిష్ ,పెనుమల్ల అన్నవరం ,ఎలిశెట్టి ప్రభాకర్, కముజు శ్రీను ,కందేరి సత్యనారాయణ, కోప్పిశెట్టి వాసు, చింతం రామకృష్ణ, కాశి ధనరాజు ,పాలంగి ఆశీర్వాధం, ముద్రగడ పణి పాలంగి వర్మ తదితరలు పాల్గోన్నారు.

# దివంగత నేత వైఎస్ఆర్ ఆదర్శప్రాయుడు

- ఘనంగా వాడవాడలా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**పోడూరు, పెన్ పవర్, జులై- 08:** రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నేతల్లో దివంగత నేత వైఎస్. రాజశేఖర్రెడ్డి ఆదర్శప్రాయుడని పార్టీ సీనియర్ నాయకుడు రుద్రరాజు శివాజీరాజు అన్నారు. వైఎస్రాజశేఖర్ఎ రెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం పోడూరు బస్టాండ్ కూడలి వద్ద వైఎస్ఆజశేఖర్రెడ్డి విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు, ఆచంట ఏఎంసీ మాజీ వైస్చైర్మన్ చేకూరి సూరిబాబు, ఎంపీటీసీ సభ్యుడు పోడూరి నాగరాజారావు(నా గరాజు) తదితరులు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు. రాజశేఖర్రెడ్డి అన్నారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని కార్యక్రమంలో నాయకులు పోతుమూడి రామచంద్రరావు, పితాని పండు, గంటా గిరిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. %×

లి గుమ్మలూరులో పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి నాగన్న, సర్పంచి గొట్టుముక్కల సోనియారాణి, రమేష్ తదితరులు హాజరై వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవిటంలో వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో భాగంగా దుప్పట్లు పంపిణీ చేశారు.